APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | మంగళవారం | 03 ఫిబ్రవరి 2026 | సంపుటి : 17 | సంచిక : 148 | పేజీలు : 12 | వెల : 5/-



## చీరలు కాదు.. బడ్జెట్‌పై చర్చించండి

2లో



## మరింతగా దిగివస్తున్న బంగారం ధరలు

- 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,51,530కి చేరిక
- రూ.3 లక్షలకు చేరుకున్న కిలో వెండి ధర

2లో

# సిట్ చీఫ్.. మాటలు ఆపు!



- ఐపీఎస్ అధికారి సజ్జనార్‌కు బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు హితబోధ
- కేసుల విచారణ నేపథ్యంలో ఇష్టారీతిగా వ్యాఖ్యలు సరికావని తన్నీరు సలహా
- చట్టవిరుద్ధ ఫోన్‌ట్యాపింగ్ అని ఎలా ప్రకటిస్తారంటూ హరీశ్‌ప్రశ్న
- ఇది పోలీస్ మాన్యువల్‌కు వ్యతిరేకం అని తెలియదా అంటూ ఎద్దేవా
- కెసిఆర్ విచారణ అనంతర వ్యాఖ్యలపై హరీష్‌రావు తీవ్ర అభ్యంతరం

**హైదరాబాద్- నీలగిరివార్త :**

చట్టవిరుద్ధ ఫోన్ ట్యాపింగ్ కేసులో కెసిఆర్ విచారణ ముగిసిందని నగర పోలీస్ కమిషనర్, సిట్ ఇన్‌ఛార్జ్ సజ్జనార్ చేసిన ప్రకటనపై మాజీ మంత్రి హరీశ్‌రావు సీరియస్ అయ్యారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం విచారణలోనే ఉన్నప్పుడే ఇల్లీగల్ అని ఎలా తేల్చేశారని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ ఇల్లీగల్ అవునా కాదా అనేది ఇండియన్ టెలిగ్రాఫ్ చట్టం నిర్ణయించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ వ్యాఖ్యలను కోర్టు ధిక్కరణ కింద పరిగణించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ అంశంపై విచారణ కొనసాగుతున్న దశలోనే దీనిని అక్రమంగా పేర్కొనడం చట్ట విరుద్ధమని హరీశ్‌రావు తెలిపారు.కానీ ఈ తరహా వ్యాఖ్యలు సిట్ చీఫ్ సజ్జనార్ చేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తుందని విమర్శించారు. రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యంలో న్యాయస్థానం తుది తీర్పు

మిగతా 2వ పేజీలో...



## సోషల్‌మీడియా పోస్టులపై కేసులు తగవు!

### తెలంగాణ సర్కారుకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

- హైకోర్టు తీర్పును సవాల్ చేసిన ప్రభుత్వానికి షాక్
- సోషల్ మీడియా పోస్టులపై అప్పీల్ తిరస్కరణ
- ప్రాథమిక హక్కుల పరిధిలోనే పని చేయాలని చురకలు
- సీఎంకు వ్యతిరేక పోస్టులపై కేసులు చెల్లవని మొట్టికాయలు
- వ్యక్తిగతంగా జరిగిన నష్టం కచ్చితంగా తెలపాలని సూచన



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

కాంగ్రెస్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో మరోసారి ఎదురుదెబ్బ తగలింది. సామాజిక మాధ్యమాల పోస్టులపై రాష్ట్ర ప్రభుత్వం అడ్డగోలుగా కేసులు పెట్టడం ఏ మాత్రం చెల్లదంటూ గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పీల్‌ను అత్యున్నత ధర్మాసనం తిరస్కరించింది. సోషల్ మీడియా పోస్టులపై అక్రమ కేసులు పెట్టడం ఏమాత్రం చెల్లదని గత ఏడాది సెప్టెంబర్‌లో హైకోర్టు సంచలన తీర్పును ఇచ్చింది. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులతో పాటు చట్టాల స్ఫూర్తితోనే పోలీసులు పని చేయాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ తీర్పు అప్రజాస్వామిక పద్ధతులతో సోషల్ మీడియా యాక్టివిస్టులను అణచివేయాలని చూస్తున్న ప్రభుత్వానికి ఒక హెచ్చరికగా మారింది. ఒక ట్వీట్ చేసినందుకు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసినందుకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా

మిగతా 2వ పేజీలో...



## పదవి కోసం కూతురు హత్య

- చిన్నారి జీవితాన్ని చిదిమిన పంచాయతీ ఎన్నికలు
- ముగ్గురు సంతానం నిబంధనే కారణం
- నిజామాబాద్ జిల్లాలో ఘటన
- హత్య కేసు ఛేదించిన పోలీసులు

2లో



## ఆడుకుంటూ వెళ్లి..

- చెరువులో పడి ఇద్దరు బాలలు మృతి
- కేసీ తండాలో విషాదం

2లో




## వికటించిన రేబిస్ వ్యాక్సిన్

- రెండున్నరేళ్ల పాప మృతి విచారణ చేపడతామన్న ఆర్ఎంవో

2లో

## బీజేపీతో తెలంగాణకేం లాభం లేదు!

- 8మంది ఎంపిలున్నా, రాష్ట్రానికి శూన్యం
- పట్టణాల్లో కాంగ్రెస్‌నే గెలిపించండి
- బిఆర్ఎస్‌ను ఓడిస్తేనే అభివృద్ధి సాధ్యం
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపు



**జయశంకర్ భూపాలపల్లి- నీలగిరివార్త :**

రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రజలకు పిలుపునిచ్చారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పట్టణ ప్రాంత ప్రజలకు ఒరిగిందేమీ లేదని, అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. పట్టణ ప్రజలకు న్యాయం జరగాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించి, కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా మున్సిపల్ శాఖ బాధ్యతలను నిర్వహిస్తూ, పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు , సంక్షేమ పథకాల అమలుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని వివరించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తామని, మున్సిపాలిటీలను అభివృద్ధి పథంలో నడిపిస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. భూపాలపల్లి జిల్లా కాటారం

మిగతా 2వ పేజీలో...

## నిజాంకు వ్యతిరేకంగా 'రావి' పోరాటం



- సొంత ఆస్తులను పేదలకు పంచిన మహనీయుడు
- రావి నారాయణరెడ్డిని కొనియాడిన సీఎం రేవంత్
- ఆయన లాంటి నేతలు ఈ రోజుల్లో అరుదని కితాబు
- రావి సంస్మరణ సభలో ముఖ్యమంత్రి కీలక వ్యాఖ్యలు

2లో

## రాష్ట్రంలో హింసను ప్రేరేపించేలా వైకాపా కుట్రలు

- అలజడి సృష్టించేందుకే ఆ పార్టీ నేతలు బూతులు
- ఆ పార్టీ ట్రాప్‌లో పడితే వారికీ.. మనకీ తేడా ఉండదు
- లడ్డూ కల్తీ వ్యవహారంలో వైకాపా అడ్డంగా దొరికిపోయింది
- అందుకే ఫ్రస్ట్రేషన్‌లో నానా యాగీ చేసే ప్రయత్నాలు
- వైకాపా కుట్రలతో టిడిపి నేతలు జాగ్రత్తగా ఉండాల్సిందే
- పార్టీ నేతలతో చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్ నిర్వహణ



**అమరావతి- నీలగిరివార్త :**

రాష్ట్రంలో హింసను ప్రేరేపించటానికి వైకాపా కుట్రలు పన్నుతోందని తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు అన్నారు. అధికారం కోల్పోయామనే అసహనంతోనే రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోందని.. అలజడి సృష్టించేందుకే ఆ పార్టీ నేతలు బూతులు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రులు, పార్టీ సీనియర్ నేతలతో సీఎం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. హింస, విధ్వంసం, అవినీతి పునాదులపై వైకాపా పుట్టింది.ఆ పార్టీ ట్రాప్‌లో పడితే వారికీ.. మనకీ తేడా ఉండదని చంద్రబాబు అన్నారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో వైకాపా అడ్డంగా దొరికిపోయింది. రాష్ట్ర ప్రజలంతా ఆ పార్టీని చీదరించుకుంటున్నారు. చేసిన పాపాలను దారిమళ్లించాలనేది వైకాపా కుట్ర. పెట్టుబడులు సాధించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్నదే మన ప్రధాన అజెండా. అది వైకాపా

మిగతా 2వ పేజీలో...



## అమలు కానీ హామీలతో మోసం

- గ్యారెంటీల పేరుతో ఓట్లు దండుకున్న కాంగ్రెస్
- బూటకపు హామీలు - మోసపూరిత వాగ్దానాలు
- ఛార్జ్‌షీట్ విడుదల చేసిన బిజెపి చీఫ్ రామచంద్రరావు

2లో

## బలూచీలో ఆత్మాహుతి దాడి

- 50 మంది మృతి చెందినట్లు అధికారులు వెల్లడి
- ఇద్దరు మహిళా ఆత్మాహుతి బాంబర్లు పాల్గొన్నట్లు గుర్తింపు

2లో

## కులం కాదు.. గుణం చూసి ఓటేయండి

- మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాం
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



**హైదరాబాద్- నీలగిరివార్త :**

మున్సిపల్ ఎన్నికల్లో కులం కాదని.. గుణం చూసి ఓటేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. పైసలు కాదని.. పని చేసేవారికి ఓటు వేయాలని సూచించారు. మంచి అభ్యర్థులు ఏ పార్టీ నుంచి పోటీ చేసినా ఓటు వేయాలని కోరారు. తెలంగాణ జాగృతి తరఫున మంచి అభ్యర్థులు ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై పోటీ చేస్తున్నారని కవిత పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి కార్యాలయంలో సోమవారం మీడియాతో కవిత మాట్లాడారు. మాజీ మంత్రి కేటీఆర్ టార్గెట్‌గా విమర్శలు చేశారు. మునిసిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఎవరు నిలబడ్డ కారు గుర్తుపై ఓటు వేయాలని కేటీఆర్ చెబుతున్నారని ప్రస్తావించారు. చెడ్డ వాళ్లకి ఓటు వేయాలని కేటీఆర్ చెబుతున్నారా అని ప్రశ్నించారు. కేటీఆర్ మాటలు నియంతృత్వం, రాచరికపు పోకడలకు నిదర్శనమని విమర్శించారు. రేవంత్‌రెడ్డితో

మిగతా 2వ పేజీలో...

నీలగిరి వార్త
మంగళవారం
03 ఫిబ్రవరి 2026

# సర్పంచ్ ఎన్నిక కోసం కన్నకూతురు బలి

- ముగ్గురు సంతానం నిబంధనతో ఒకరిని చంపేసిన తండ్రి
- బాలిక హత్యను ఛేదించిన నిజామాబాద్ పోలీసులు



**నిజామాబాద్- నీలగిరివార్త :** పంచాయితీ ఎన్నికల కోసం ఓ తండ్రి కన్నకూతురునే బలితీసుకున్నాడు. కంటికి రెప్పలా చూసుకోవాల్సిన కన్న తండ్రి తన స్వార్థం కోసం అభం శుభం తెలియని ఆరేళ్ల కూతురిని హత్య చేసిన సంఘటన కలకలం రేపుతోంది. ఈ సంఘటన నిజామాబాద్‌లో వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్ర నాందేడ్ జిల్లా ముఖేడ్ తాలూకా కేరూర్‌కు చెందిన పాండురంగ, త్వరలో జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయడానికి సన్నాహాలు చేసుకుంటున్నాడు. అయితే, ముగ్గురు పిల్లలు ఉంటే పోటీకి అనర్హత ఉందని పాండురంగ దారుణమైన నిర్ణయం తీసుకున్నాడు. తన ఆరేళ్ల పెద్ద కూతురు ప్రాచీని బైక్‌పై తీసుకొచ్చి నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం ఎఆర్పి శివారులో కాలువలో పడేసి చంపేశాడు. కెనాల్‌లో మృతదేహాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పాప మృతదేహాన్ని బయటకు తీసి.. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. విచారణలో కన్న తండ్రే హంతకుడని తేలింది. పాండురంగ్‌తో పాటు అతనికి సహకరించిన గణెళిష్ షిండేను అరెస్ట్ చేశారు. బాలికను తీసుకువచ్చేందుకు ఉపయోగించిన బైక్, మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు నిజామాబాద్ సీపీ సాయి చైతన్య తెలిపారు. ఈ కేసులో మృతురాలు తండ్రి పాండురంగతో పాటు కేరూరు సర్పంచ్ గణెళిష్ ను పోలీసులు అరెస్ట్ చేశారు.

# చీరల గురించి కాదు..బడ్జెట్‌పై చర్చించండి

## సోషల్ మీడియా వార్తలపై ఆర్థిక మంత్రి నిర్మలమ్మ అసహనం

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
ఏటా బడ్జెట్ వేళ ఆర్థిక కేటాయింపుల పైనే కాకుండా.. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ధరించే చీరల పైనా అందరి దృష్టి ఉంటుంది. ఎందుకంటే ఆమె చేనేతకు సంబంధించిన ప్రత్యేకించిన చీరలను ధరిస్తారు. అలాగే ఎంతో హుందాగా దర్శనమిస్తారు. ఈ సందర్భంగా ఏటా ఆమె ధరించే చీరలపై చర్చ సాగుతూనే ఉంటుంది. దేశ సంస్కృతీ సంప్రదాయాల్ని ప్రతిబింబించేలా ఆమె ఎంచుకునే చీరల పైనా చర్చలు జరుగుతాయి. ప్రతి ఏడాది బడ్జెట్ సమయంలో తన చీరలపై జరుగుతోన్న చర్చలపై ఆర్థికమంత్రి అసహనం వ్యక్తంచేశారు. ప్రతి సంవత్సరం బడ్జెట్రోజు నేను ఏం ధరించబోతున్నా ననే ప్రశ్నలు నాకు ఒత్తిడిగా మారుతున్నాయన్నారు. 'ఎందుకు ఇలా ప్రశ్నలతో వేధిస్తున్నారు? ఒకవేళ బ్జడెట్ ప్రవేశపెట్టేది



పురుష మంత్రులైతే వారిని కూడా ఇలాగే వారి దుస్తుల గురించి అడిగేవారా? నేను ధరించే చీరను కూడా బ్జడెట్‌లో ఒక అంశంలా మార్చేస్తున్నారు' అంటూ సీతారామన్ అసహనం వ్యక్తంచేశారు. బడ్జెట్లో ఉన్న అంశాలు ఏమిటి అనే విషయాలను తెలుసుకోవడంపై ప్రజలు దృష్టి పెట్టాలని.. తన చీరలపై కాదని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. ఇటువంటి అనవసర విషయాల గురించి ఆలోచించడం వల్ల ముఖ్యమైన విషయాలపై పట్టు కోల్పోతామన్నారు. కాగా ఆదివారం ప్రవేశపెట్టిన బడ్జెట్ వేళ ఆమె కాంచీపురం చీరలో కన్పించారు. బంగారు, కాఫీ వర్ణం అంచుతో ఉన్న మెజెంటా రంగు చీర, గోల్డెన్ కలర్ బ్లౌజ్, శాలువాతో కన్పించారు. అది తమిళనాడు నేపథ్యం ఉన్న చీర. కొన్ని నెలల్లో ఆ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ.. ఆమె కాంచీపురం చీరను ఎంచుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. దీనిపై నెట్టింట చర్చ జరుగుతోన్న సమయంలో నిర్మలా సీతారామన్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం

# చెరువులో పడి ఇద్దరు బాలలు మృతి

**రంగారెడ్డి- నీలగిరివార్త :** మహేశ్వరం మండల కేంద్రంలోని కేసీ తండాలో విషాదం చోటు చేసుకుంది. ఆడుకుంటున్న ఇద్దరు బాలురు కేసీ తండా సమీపంలోని కొత్వాల్ చెరువులో పడి ప్రాణాలు కోల్పోయారు. కేసీ తండాకు చెందిన జటావత్ రిషి, బద్రీనాథ్ అనే ఇద్దరు బాలురు ఆటలాడుకుంటూ చెరువు సమీపానికి వెళ్లారు. అక్కడ ప్రమాదవశాత్తు చెరువులో పడిపోయారు. వారి కుటుంబ సభ్యులు, స్థానికులు ఇచ్చిన సమాచారంతో వెంటనే పోలీసులు, రెస్క్యూ టీమ్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. చెరువులో గాలింపు చర్యలు చేపట్టిన బృందం కొద్దిసేపటికే ఇద్దరి మృతదేహాలను వెలికితీసింది. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ దుర్ఘటనతో కేసీ తండా ప్రాంతంలో విషాద ఛాయలు అలముకున్నాయి. చిన్నారుల మరణంతో తల్లిదండ్రులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

# నిజాంకు వ్యతిరేకంగా 'రావి' పోరాటం

**రావి సంస్మరణ సభలో ముఖ్యమంత్రి కీలక వ్యాఖ్యలు**



**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణలో పదవులన్నీ కేసీఆర్ కుటుంబం అనుభవించి, అక్రమంగా సంపాదించిందని సిఎం రేంవత్ రెడ్డి అన్నారు. వందల ఎకరాల ఫామ్‌హౌస్‌లు, వేల కోట్ల వ్యాపారాలు మీకెలా వచ్చాయి..? బీఆర్ఎస్ నేతలు చేయాల్సిన తప్పులన్నీ చేశారు. నేరాలు చేస్తాం.. ప్రశ్నించవద్దని మీరెలా అంటారు? అక్రమ మార్గాలు ఎంచుకున్నప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా విచారణ తప్పదని సీఎం స్పష్టం చేశారు. రావినారాయణ రెడ్డి స్మారక కార్యక్రమంలో సిఎం మాట్లాడారు. రావి నారాయణరెడ్డి స్ఫూర్తితో తాము పనిచేస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అమరవీరుల స్మారక ట్రస్టు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రావి నారాయణరెడ్డి పురస్కారాన్ని జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి సీఎం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. 60 ఏళ్లు వచ్చేసరికి రాజకీయ పదవీ విరమణ చేసిన గొప్ప నాయకుడు రావి నారాయణరెడ్డి. ప్రజల నుంచి తిరస్కారం పొందినా.. నేటి నేత లకు పదవీ వ్యామోహం పోవడం లేదు. రావి నారాయణ రెడ్డి నేషనల్ అవార్డు పొందడం ఎంతో గొప్పదిగా భావిస్తానని అవార్డు గ్రహీత జస్టిస్ సుదర్శన్ రెడ్డి అన్నారు. రావి నారాయణ రెడ్డి నిత్య చైతన్య స్ఫూర్తి అని కొనియాడారు.

# రాజకీయ గుర్తింపు కోసం మునీర్ పేరిట పుస్తకం

**నీలగిరివార్త - ఆదిలాబాద్ ప్రతినిధి :**
ఫ్యూడల్ వ్యవస్థలో ప్రజల రక్షణ కోసం సర్వస్వం త్యాగం చేసిన మహోన్నత మూర్తి స్వర్గీయుడు మునీర్ సార్. మావోయిస్టులు, కిరాయి హంతకుల చేతిలో హత్యకు గురైన కార్మిక నాయకులు వీ.టి అబ్రహం ప్రియ నేస్తంగా గుర్తింపు పొందిన మునీర్ సింగరేణి కార్మికుల హక్కుల కోసం సమాజ హితం కోసం సర్వస్వం త్యాగం చేసిన త్యాగమూర్తుల, మహనీయుల జాబితాలో స్థానం పొందారు. కోల్‌బెల్ట్ వ్యాప్తంగా యూనియన్ నేతలు మొదలు రాజకీయ నాయకులకు, రాజకీయ పార్టీలకు బిక్ష పెట్టిన ఘనత సీనియర్ జర్నలిస్ట్ స్వర్గీయ మ-ునీర్ సార్ కు సొంతం అంటే అతిశయోక్తి కాదు.






తెలంగాణ ఏర్పాటు కోసం ఢిల్లీ నోయిడా దాకా అగ్గి రాజేసిన సింగరేణి కార్మికుల సమ్మెకు వ్యూహకర్త, మార్గదర్శకులు మునీర్ సార్‌కు వక్ఫ్‌బోర్డు, ఎమ్మెల్సీ, మీడియా అకాడమీ చైర్మన్ వంటి పదవులను ఇస్తామంటూ ప్రభుత్వాలు అఫర్ చేసిన చిరునవ్వుతో సున్నితంగా తిరస్కరించిన ప్రజా నాయకుడు మునీర్. ప్రజల సౌభాగ్యం కోసం ప్రజల మంగళం కోసం రాజకీయ నాయకులు ముందు వరసలో ఉండాలని గ్రామ స్థాయి నేతల నుండి ముఖ్యమంత్రుల వరకు ముక్కుసూటిగా చెప్పిన రాజకీయ గురువు. కోల్ బెల్ట్ వ్యాప్తంగా జరిగిన అనేక ఉద్యమాలతో ప్రత్యక్ష లేదా పరోక్ష సంబంధాలతో మునీర్ జీవితం సాగింది తేటతెల్లం. సింగరేణిలో నాడు కొనసాగిన అక్రమ అరెస్టులు, లాకప్ మరణాలు, ఎన్కౌంటర్ లు, మహిళల పోరాటాలను ప్రజలు ప్రభుత్వాల ముందు పెట్టిన అక్షర సత్యం మునీర్. ద్విచక్ర వాహనంతో చిన్న ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చేరిన మునీర్ చికిత్స పొందుతున్న సమ-యంలో క్యాన్సర్ బారిన పడినట్లు అది చివరి దశలో ఉన్నట్లు పిడుగు లాంటి వార్తతో మునీర్ కుటుంబ సభ్యులు సహా సిరుల తల్లి సింగరేణికి తీరని దుఃఖం మిగిల్చింది. అలసిన శరీరంతో ఇక సెలవు అంటు మార్చి 25 తెల్లవారుజామున మునీర్ సార్ కన్నుమూసారు. మునీర్ మృతి అనంతరం ఆ ఇంటి వైపు కన్నెత్తి చూడని రాజకీయ నాయకుల తమ నిజస్వరూపం బహిర్గతం చేసుకున్నారు. ప్రజల కోసం జరిగే ఉద్యమాలు, త్యాగాలు తమ గుత్తా సొమ్ము అంటు అమరుల పేరిట పుస్తకాలను వెలుగులోకి తెస్తూ వ్యవస్థీకృత నేరాలకు పాల్పడే కొందరు వ్యక్తులు అడ్డగా మారింది కోల్ బెల్ట్. అమరత్వం పేరుతో ఆస్తులు, అధికారం లక్ష్యంగా ఉనికి చాటుకుంటూ కుహనా మేధావులుగా చెలామణి అవుతున్న పలువురు వ్యక్తులు ఓ ముఠాగా ఏర్పడి మునీర్ కుటుంబ ఇంటి పరిస్థితి గురించి తెలుసుకోవడం కాదు కదా ఆ కుటుంబ సభ్యుల అనుమతి అభిప్రాయాలు తెలుసుకోకుండా పూర్తి తప్పుడు సమచారంతో పుస్తకం వెలుగులోకి తెస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి వివేక్ వెంకటస్వామి, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, కొప్పుల ఈశ్వర్ వంటి నేతలు, బ్యూరో క్రాట్లు ఇతర అధికారుల దృష్టి ఆకర్షించే ప్రయత్నంగా మునీర్ పేరిట పుస్తకం తెస్తున్నట్లు ఈ ముఠా పై ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# సీఎం చేతిలో కీలుబొమ్మలా సిట్

మొదటిపేజీ తరువాయి..

పోస్టులు చేసి నందుకు కేసులు పెడతామంటే చెల్లదని, కేసులు పెట్టే ప్రతి వ్యక్తి ఏ విధంగా తనకు వ్యక్తిగతంగా నష్టం జరిగిందో చెప్పాల్సిన అవసరం బాధ్యత ఉంటుందని అప్పుడే ఎఫ్ఐఆర్లు నమోదు చేయాలని కఠినమైన ఆదేశాలను మార్గదర్శకాలను జారీ చేసింది. ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా చేసిన పోస్టుల వలన మనోభావాలు దెబ్బతిన్నాయి, సామాజిక సమతుల్యత దెబ్బతింటుంది అంటూ అసత్యపు పునాదుల పైన అక్రమ కేసులు ఇప్పటిదాకా పెట్టిన ప్రభుత్వానికి ఈ తీర్పు ఒక గట్టి ఎదురు దెబ్బ అని చెప్పవచ్చు. హైకోర్టు తన తీర్పులో ఇచ్చిన మార్గదర్శకాలు చాలా స్పష్టంగా ఉన్నాయి. పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసే ముందు ఫిర్యాదుదారుడు స్వ-యంగా బాధితుడా కాదా అనేది నిర్ధారించుకోవాలి, మూడవ పక్షం చేసే ఫిర్యాదులు పరువు నష్టం కేసులలో చెల్లవు. ప్రాథమిక విచారణ లేకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేయకూడదు. అంతేకాకుండా, కేవలం రాజకీయ విమర్శలు లేదా కఠినమైన వ్యాఖ్యలను నేరంగా పరిగణించకూడదు. హింసను ప్రేరేపిస్తేనే అలాంటి కేసులు నమోదు చేయాలి. పరువు నష్టం అనేది నాన్-కాగ్ని జబుల్ నేరం కాబట్టి, నేరుగా ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా, ఫిర్యాదుదా రుడు మెజిస్ట్రేట్‌ను సంప్రదించాలని హైకోర్టు సూచించింది.

# గుణం చూసి ఓటేయండి

మొదటిపేజీ తరువాయి..

హరీశ్‌రావు కుమ్మక్కు అయి.. నాటకాలాడుతున్నారని కవిత విమర్శలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో ఫెయి ర్‌గా విచారణ జరగాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై కేసీఆర్‌ని సిట్ విచారణకు పిలిచిందని ప్రస్తావించారు. ఈ కేసులో సిట్ విచారణకు పిలిస్తే ఎవరైనా పోక తప్పదని కవిత స్పష్టం చేశారు. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో తెలంగాణకు మోదీ సర్కార్ అన్యాయం చేసిందని కవిత విమర్శలు చేశారు. హైదరాబాద్‌లో వరుసగా అగ్నిప్రమాదాలు జరుగుతున్న ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రశ్నించారు. గంజాయి ముఠా దాడులకు పాల్పడుతున్న కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.

# బీజేపీతో.. లాభం లేదు!

మొదటిపేజీ తరువాయి..

మండలంలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..తెలంగాణ నుంచి ఎనిమిది మంది బీజేపీ పార్లమెంట్ సభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ, కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులను సాధించడంలో వారు పూర్తిగా విఫలమయ్యారని శ్రీధర్ బాబు విమర్శించారు. ఇంతమంది ఎంపీలు ఉండి కూడా నిధులు రాకపోవడం బాధాకరమని, ఇది రాష్ట్ర ప్రజలకు జరిగిన అవమానమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ బడ్జెట్ తెలంగాణ ప్రజల ఆశలపై నీళ్లు చల్లిందని, పూర్తిగా నిరాశజనకంగా ఉందని ఆయన విమర్శించారు.

# రేబిస్ వ్యాక్సిన్ వికటించి పాప మృతి

**కామారెడ్డి- నీలగిరివార్త :** యాంటీ రేబిస్ వ్యాక్సిన్ వికటించి చిన్నారి మృతి చెందింది. ఈ ఘటన కామారెడ్డిలో చోటుచేసుకున్నది. చిన్నారి మృతి ఘటనపై విచారణ చేపడుతామని ఆర్ఎంవో సంతోష్ తెలిపారు. కామారెడ్డి మండలం కొటాల్‌పల్లికి చెందిన అర్చన-రమేశ్ దంపతులు కామారెడ్డిలోని అయ్యప్ప నగర్‌కాలనీలో నివాసముంటున్నారు. వీరికి బాబు, పాప ఉన్నారు. జనవరి 25న ఇంటి ఎదుట ఆడుకుంటుండగా రెండున్నరేండ్ల క్రితిక్ సారాను కుక్క కరిచింది. కుటుంబ సభ్యులు వెంటనే కామారెడ్డి ప్రభుత్వ దవాఖాన తరలించగా, ఇంజెక్షన్ ఇచ్చారు. ఆదివారం మూడో డోస్ ఇప్పించడానికి చిన్నారిని జీజీహెచ్‌కు తీసుకొచ్చారు. డోస్ తీసుకోగానే చిన్నారి అపస్మారక స్థితికి చేరగా, వెంటనే ప్రైవేట్ దవాఖానకు తరలించగా అప్పటికే చిన్నారి మృతి చెందింది. వైద్యుల నిర్లక్ష్యంతోనే చిన్నారి మృతి చెందిందని కుటుంబ సభ్యులు, బంధువులు ఆగ్రహం వ్యక్తంచేస్తూ ఆందోళనకు దిగారు. దవాఖానలోని ఫర్నిచర్, అద్దాలను ధ్వంసం చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు అక్కడికి చేరుకొని బాధిత కుటుంబీకులకు నచ్చజెప్పినా వినిపించుకోకుండా సుమారు రెండున్నర గంటలపాటు ఆందోళన చేశారు.

# దిగివస్తున్న బంగారం ధరలు

**హైదరాబాద్- నీలగిరివార్త :** బంగారం, వెండి ధరలు పెట్టుబడిదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇటీవలి కాలంలో భారీగా పెరిగిన వెండి, బంగారం ధరలు గత నాలుగైదు రోజులుగా అంతే స్థాయిలో పతనమవుతున్నాయి. ఆల్ టైమ్ గరిష్ఠానికి చేరుకున్న బంగారం, వెండి ధరల్లో భారీగా లాభాల స్వీకరణ జరుగుతుండడమే దీనికి కారణంగా కనిపిస్తోంది. కొనుగోలుదారులకు ఆనందాన్ని కలిగించకున్నా కొంతమేర దిగివస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి సోమవారం ఉదయం 9:30 గంటల సమ-యంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,51,530కి చేరింది. నిన్నటి ధరతో పోల్చుకుంటే ఏకంగా 9,050 రూపాయలు తగ్గింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,38,900కి చేరింది. నిన్నటి ధరతో పోల్చుకుంటే 8,300 రూపాయలు తగ్గింది.

# బలూచీ ఆత్మాహుతి దాడిలో 50మది మృతి

**ఇస్లామాబాద్ :** పాకిస్థాన్‌లోని బలోచిస్థాన్ ప్రావిన్సులో నరమేథం కొనసాగుతోంది. పాక్ సైన్యం చేపట్టిన ఆపరేషన్‌కు వ్యతిరేకంగా ఆత్మాహుతి దాడులు సాగుతున్నాయి. దీంతో ఇప్పటికే వందల్లో మృతి చెందారు. బలూచిలోని 12 వేర్వేరు ప్రాంతాల్లో పెద్దఎత్తున జరుగుతోన్న దాడులకు బాధ్యత వహిస్తూ.. బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ ప్రకటన వెలువరించింది. పాక్ దళాలపై దాడి చేసింది తమ విభాగానికి చెందిన ఇద్దరు మహిళా ఆత్మాహుతి బాంబర్లేనని వెల్లడించింది. వీరిలో 24 ఏళ్ల ఆసిఫా మెంగల్ అనే యువతి చేసిన దాడిలో పాక్ సిబ్బంది సహా 50 మంది మృతి చెందినట్లు తెలిపింది. మరో ఆత్మాహుతి బాంబర్ దాడిలోనూ అనేకమంది ప్రాణాలు కోల్పోయినట్లు పేర్కొంది. అయితే ఆ బాంబర్ పేరును మాత్రం వెల్లడించలేదు. బలోచిస్థాన్ అంతటా భద్రతా దళాలను లక్ష్యంగా చేసుకొని 'హీరోఫ్' పేరుతో రెండో దశ ఆపరేషన్‌ను ప్రారంభించనున్నట్లు బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ ఆదివారం పేర్కొంది.

# సిట్ చీఫ్.. మాటలు ఆపు!

మొదటిపేజీ తరువాయి..

ఇచ్చే వరకు ఏ ఆరోపణను కూడా నేరంగా పరిగణించకూడదన్నది స్థిరమైన న్యాయ-సూత్రమని ఆయన స్పష్టం చేశారు. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 21లో భాగమైన డాక్టరిన్ ఆఫ్ ప్రిజంప్షన్ ఆఫ్ ఇన్నెసెన్స్ చెబుతుందని తెలిపారు. దర్యాప్తు చేయడమే పోలీసుల బాధ్యత తప్ప.. తీర్పు చెప్పే అధికారం వారికి లేదని వ్యాఖ్యానించారు..ఫోన్ ట్యాపింగ్ చట్టబద్ధమా? కాదా అన్నది భారత టెలిగ్రాఫ్ చట్టంలోని సెక్షన్ 5(2), ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్ అలాగే పీయూసీఎల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఉందో లేదో న్యాయస్థానమే నిర్ణయించాల్సి ఉంటుందని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కానీ కేసీఆర్ సిట్ విచారణ పూర్తయ్యిందని చేసిన అధికారిక ప్రకటనలోనే అక్రమమం అని తేల్చడం సరికాదని అన్నారు. సిట్ చీఫ్ సజ్జనార్ వ్యాఖ్యలు దర్యాప్తు ఫలితంపై ముందస్తు అభిప్రాయంతో ఉన్నట్లు కనిపిస్తున్నాయని హరీశ్‌రావు తెలిపారు. ఇది ఆలిండియా సర్వీసెస్ (కండక్ట్) రూల్స్ 1968కు విరుద్ధమని అన్నారు. మాజీ సీఎం, ప్రతిపక్ష నాయకుడికి సంబంధించి రాజకీయంగా సున్నితమైన అంశంలో ఇలాంటి వ్యాఖ్యలు రావడం ద్వారా దర్యా ప్తులో నిష్పక్షపాతత్వంపై అనుమానాలను కలిగిస్తున్నాయని తెలిపారు. విచారణకు ముందే తప్పు జరిగిందనే భావన కలిగించేలా చేసిన ప్రకటనలు ప్రజలకు న్యాయవ్యవస్థపై ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీస్తాయని అన్నారు. పోలీస్ కమ్యూనికేషన్లను రాజకీయ కథనాలను బలపరిచేందుకు ఉపయోగించరాదని స్పష్టం చేశారు. దర్యాప్తు సంస్థలు స్వతంత్రంగా, వృత్తి పరంగా చట్ట పరిధిలోకి లోబడే పనిచేయాలని హరీశ్‌రావు సూచించారు.
పోలీసుల ప్రకటనల ద్వారా కాకుండా తీర్పులను కోర్టులు ఇవ్వాలని అన్నారు. రాజ్యాంగ పరి మితులను దర్యాప్తు సంస్థలు విస్మరిస్తే ప్రజా స్వామ్యం నిలవదని హెచ్చరించారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్‌ను సీట్ చీఫ్ ఎందుకు గుర్తించడం లేదని ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో హరీష్‌రావు ఒక పోస్టు పెట్టారు. పోలీసులకు దర్యాప్తు బాధ్యత మాత్రమే అప్పగించబడిందని, విచారణ దశలో ఏదైనా చర్యను చట్టవిరుద్ధమని ప్రక టించడానికి పోలీసులు న్యాయమూర్తులో లేదా న్యాయనిర్ణేతలో కాదని పేర్కొన్నారు.

# గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ మోసం

**ఛార్జ్‌షీట్ విడుదల చేసిన బిజెపి చీఫ్ రామచంద్రరావు**



**హైదరాబాద్- నీలగిరివార్త :**
గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ఓట్లు దండుకున్నదే కానీ ప్రజలకు చేసిందేమీ లేదని టీబీజేపీ చీఫ్ రాంచందర్‌రావు విమర్శించారు. ఈ మేరకు రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై రాంచందర్ రావు నిప్పులు చెరిగారు. సోమవారం హైదరాబాద్‌లోని హోటల్ పీపుల్స్ ప్లాజాలో 'బూటకపు హామీలు – మోసపూరిత వాగ్దానాలు' అంటూ కాంగ్రెస్ అరాచక, అవినీతి పాలనపై రాం ఛార్జ్‌షీట్ విడుదల చేశారు. కాంగ్రెస్ బూటకపు హామీలు, మోసపూరిత వాగ్దానాలు, సేవ్ తెలంగాణ, ఓట్ బీజేపీ థీమ్‌తో ఈ ఛార్జ్ షీట్‌ను విడుదల చేశామన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వలేని పరిస్థితుల్లో రేవంత్ ప్రభుత్వం ఉండటం దురదృష్టకరమన్నారు. ఓయూకి వెయ్యి కోట్లు ఇస్తా మని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని.. కానీ నేటికి ఒక్క పైసా కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు.

# రాష్ట్రంలో హింస కు వైకాపా కుట్రలు

మొదటిపేజీ తరువాయి.

నేతలకు నచ్చడం లేదు. అందుకే అడ్డుకునేందుకు కుట్రలకు పాల్పడుతున్నారు. తప్పు చేసిన ప్రతి ఒక్కరినీ చట్టపరంగా శిక్షించి తీరుతాం. తెదేపా కార్యకర్తలు సంయమనం పాటించేలా మంత్రులు, నేతలు బాధ్యత తీసుకోవాలి. కార్యకర్తలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని వైకాపా ట్రాప్‌లో పడొద్దు. అలా జరగకుండా పార్టీ నేతలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వైసీపీపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చ-నీయాంశంగా మారాయి. రాష్ట్ర పునర్నిర్మాణాన్ని జీర్ణించుకోలేక వైసీపీలో ఫ్రస్టేషన్ పెరిగిందని చంద్రబాబు విమర్శించారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist), Telangana. Published at V.M.PUB-LICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# కీళ్ల వ్యాధులకు సమర్ధవంతమైన చికిత్స డాక్టర్ ఉపేందర్ సాతెల్ల

**నీలగిరి వార్త నారాయణఖేడ్ ఫిబ్రవరి 2 :**



నారాయణఖేడ్ పట్టణంలోని గాత్రి ఆసుపత్రిలో కీళ్ల వ్యాధుల చికిత్స నిపుణులు డాక్టర్ ఉపేందర్ సాతెల్ల (ఎంబీబీఎస్, ఓఎస్ఎం, ఎంఎస్ ఆర్థో) రోగులకు అత్యాధునిక వైద్య సేవలు అందిస్తున్నారు.ఎముకలు, కీళ్లు, మోకాళ్ల నొప్పులు, వెన్నెముక సమస్యలు, బొక్కల సంబంధిత వ్యాధులు, ప్రమాదాల్లో గాయపడిన ఎముకల చికిత్సలో డాక్టర్ ఉపేందర్ సాతెల్లకు విశేష అనుభవం ఉంది. ముఖ్యంగా వృద్ధుల్లో కనిపించే మోకాళ్ల నొప్పులు, కీళ్ల దెబ్బతినడం, ఆస్టియో ఆర్థరైటిస్ వంటి సమస్యలకు శస్త్రచికిత్స లేకుండా సరైన చికిత్స అందించడం ఆయన ప్రత్యేకతగా నిలుస్తోంది. గాత్రి ఆసుపత్రిలో ఆధునిక వైద్య పరికరాలతో పాటు రోగులకు సరైన సలహాలు, నాణ్యమైన చికిత్స అందిస్తూ తక్కువ ఖర్చుతో మెరుగైన సేవలు అందిస్తున్నారని పలువురు రోగులు ప్రశంసిస్తున్నారు. ఎముకల నొప్పులతో బాధపడుతున్న వారు ముందుగానే వైద్యులను సంప్రదిస్తే సమస్య తీవ్రత తగ్గుతుందని డాక్టర్ ఉపేందర్ సాతెల్ల సూచిస్తున్నారు.కీళ్ల వ్యాధులు, బొక్కల సమస్యలతో బాధపడుతున్న రోగులు నారాయణఖేడ్ పట్టణంలోని గాత్రి ఆసుపత్రిలో డాక్టర్ ఉపేందర్ సాతెల్లను సంప్రదించి వైద్య సేవలు పొందవచ్చని ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది.గాత్రి ఆయుపత్రిలో ఎముకల నిపుణులతో పాటు చెవి, ముక్కు, గొంతు, వైద్య నిపుణులు డాక్టర్ సురేష్ కుమార్ ఎంబీబీఎస్ (ఓఎస్ఎం), డిఎల్ఓ, డి.ఎన్.బి (ఈ.ఎన్. టి) యశోద డాక్టర్ ప్రతి మంగళవారం అందుబాటులో ఉంటారని నిర్వాహకులు సాయిలు అన్నారు. మరిన్ని వివరాలకు 9502830068 సంప్రదించాలనన్నారు. నారాయణఖేడ్ పట్టణంలో గాత్రి ఆసుపత్రిలో అందుతున్న సేవలను నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అభివృద్దే ధ్యేయంగా పని చేస్తా

- ఆశీర్వదించి పట్టం కట్టండి.
- 13 వ వార్డు అభ్యర్థి డాక్టర్ బాలాగౌడ్

**నీలగిరి వార్త నారాయణఖేడ్ ఫిబ్రవరి 2 :**



13 వ వార్డు అభివృద్దే ధ్యేయంగా పని చేస్తానని ఓటర్లు భారీ మెజారిటీతో గెలిపించాలని 13 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి డాక్టర్ బాలాగౌడ్ ఓటర్లను కోరారు ఎన్నికల సందర్భంగా సోమవారం ఆయన నీలగిరి వార్త తో మాట్లాడారు చిత్త శుద్ధి తో పని చేస్తానని ఆశీర్వాదించాలని వార్డు అభివృద్ధికి మురికి కాలువల నిర్మాణం, పరిశుద్య పనులు, మంచి నీటి సమస్య పరిష్కరిస్తానాన్నారు ప్రజా సేవ చేసేందుకు కాన్సిలర్ గా తనకు అవకాశం కల్పించాలని ఆయన కోరారు. కేంద్రం నుంచి నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానాన్నారు.

# ఘనంగా మోటకొండూరు జిల్లా పరిషత్ పాఠశాల 1990 బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం

**యాదాద్రి నీలగిరి వార్త**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1990 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. పదవ తరగతి వరకు ఇక్కడ విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు వివిధ వృత్తులు,హోదాల్లో స్థిరపడ్డారు. వీరంతా ఈ కార్యక్రమానికి హాజరై తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించుకున్నారు. అప్పట్లో తమకు గురువులతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. చదువుకునే రోజుల్లో అలనాటి జ్ఞాపకాలు, అనుభూతులను ఒకరికొకరు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడంతో పాటు ప్రస్తుత విద్యార్థుల క్రీడా అవసరాల కోసం రూ.10,000 నగదును పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రఘురాం రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమానికి పూర్వ ఉపాధ్యాయులు కొంతం అంజిరెడ్డి, పైళ్ళ కృష్ణారెడ్డి, బంద్రు రాజమల్లయ్య, అనంతుల బుచ్చిరెడ్డి, భాస్కరరావు, మధురవాణి హాజరయ్యారు. కార్యక్రమంలో దాదాపు 70 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# కేశవ పల్లి గ్రామంలో డ్వాక్రా మహిళ భవనానికి భూమి పూజ చేసిన

- గ్రామ సర్వంచ్ మబ్బు పావని మాణిక్యం
- గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతాం

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబు పేట్ మండలం**

నవాబుపేట్ మండల పరిధిలోని కేశవపల్లి గ్రామంలో మహిళ డ్వాక్రా భవనానికి గ్రామస్తుల తో కలిసి భూమి పూజ చేసిన గ్రామ సర్పంచ్ మబ్బు పావని మాణిక్యం ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వం చేపడుతున్న పతాకాలను గ్రామానికి తీసుకువచ్చి అభివృద్ధి చేసే విధంగా ముందుకు సాగుతానని పేర్కొన్నారు అదేవిధంగా గ్రామంలో డ్వాక్రా మహిళ భవనాన్ని నిర్మించడానికి ప్రభుత్వం నుంచి నిధులు తీసుకువచ్చి త్వరలో భవనాన్ని పూర్తి చేస్తానని మహిళలకు అన్ని విధాలుగా ఉపయోగపడే విధంగా భవనాన్ని నిర్మిస్తామని అన్నారు గ్రామంలో వివిధ కార్యక్రమాలకు నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఏఈ. సీసీ. కృష్ణ, గ్రామ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ గౌడ్, ఎం బి కే లక్ష్మి, వార్డు మెంబర్లు, ఏ మల్లారెడ్డి, కే కృష్ణయ్య, అనిల్ నాయక్, వినోద్ కుమార్, బండ రాములు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పదేళ్లు పత్తాలేరు ఇప్పుడొచ్చి

# దండాలు పెడుతున్నారా?

- పేదోళ్లకు రేషన్ కార్డు ఇవ్వనోళ్ళు.
- ఓట్లడిగేందుకు ఏ ముఖం పెట్టుకొస్తున్నారు?- మిమ్మల్ని ముంచింది 'కారు' సర్కారు
- గట్టెక్కించేది 'హస్తం' ప్రభుత్వమే!మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో
- మంత్రి పొంగులేటి నిప్పులు!

**ఖమ్మం నీలగిరి వార్త ప్రతినిధి ఫిబ్రవరి 2:**

ఏదులాపురం మున్సిపాలిటీ : "పదేళ్ల పాటు ప్రజలను గాలికొదిలేసి.. ఇవాళ ఎన్నికలు రాగానే దండాలు పెట్టుకుంటూ వస్తున్న నాయకులను నమ్ముదామా? పేదోడికి ఓ రేషన్ కార్డు ఇవ్వడానికి మనసు రాని వాళ్లకు మళ్లీ ఓట్లు వేయాలా?" అంటూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గులాబీ నేతలపై విరుచుకుపడ్డారు. సోమవారం ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 2, 22, 23, 24, 26, 27వ వార్డుల్లో నిర్వహించిన రోడ్ షోల్లో ఆయన ప్రసంగం ఆద్యంతం వాడివేడిగా సాగింది. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏ సంక్షేమం అర్హుల దరిచేరకుండా వారిని నమ్మించి మోసం చేసిన ఘనత ముమ్మాటికీ వారిదేనని ఎద్దేవా చేశారు. ఇప్పుడు తాము చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

**గాలి మోటార్ల నాయకులకు.. గల్లీ కష్టాలేం తెలుసు?**

గత ప్రభుత్వ తీరుపై పొంగులేటి తనదైన శైలిలో సెటైర్లు వేశారు. "నాడు ఫామ్ హౌస్‌లకే పరిమితమై, గాలి మోటార్లలో తిరిగిన నాయకులకు.. ఈ గల్లీల్లో డ్రైనేజీలు పొంగుతుంటే, ఇళ్లు మునుగుతుంటే ఏనాడైనా కనిపించాయా?" అని నిలదీశారు. రాజీవ్ గృహకల్ప వాసులు ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోని వారు, ఇవాళ ఎన్నికల కోసం కొత్త నాటకాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు ఇచ్చి ఆకలి తీర్చామని, అది కాంగ్రెస్ మార్కు పాలన అని చెప్పారు.



**ముంపు కష్టాలకు 'రిటైనింగ్' చెక్!**

"మాట ఇస్తే మడమ తిప్పే అలవాటు తనకు లేదన్నారు... జూన్ కల్లా కరకట్ట పూర్తి చేసి మీ ముంపు కష్టాలు తీర్చి తీరుతా" అని మంత్రి మరోమారు హామీ ఇచ్చారు. రూ. 690 కోట్లతో నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ ఏదులాపురానికి రక్షణ కవచంలా మారుతుందని, రాజీవ్ గృహకల్ప ఇళ్లకు కొత్త హంగులు అద్దడంతో పాటు ప్రతి ఇంటికీ నల్లా నీరు ఇచ్చే బాధ్యత తనదని భరోసా ఇచ్చారు. ఇప్పటికే మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో కలిపి సుమారు రూ.308 కోట్లతో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని, ఏదులాపురాన్ని రాష్ట్రానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. అభివృద్ధి కావాలంటే హస్తం గుర్తుకే ఓటేయాలని, కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పొంగులేటి పిలుపునిచ్చారు.

# మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపికకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి






- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపిక ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపిక ప్రక్రియ, ఎక్స్ ఆఫీషియో సభ్యుల ఓటు హక్కు వినియోగం తదితర అంశాలపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని, ఎక్కడా చిన్నపాటి లోపాలకు కూడా అవకాశం ఇవ్వకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపిక సందర్భంగా శాంతి భద్రతలకు భంగం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఎన్నికల ప్రవర్తన నియామావళి పూర్తిగా అమలులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, నిబంధనల ఉల్లంఘనలకు తావు లేకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. ఎంపిక ప్రక్రియలో భాగంగా కౌన్సిలర్లకు, ఎక్స్ ఆఫీషియో సభ్యులకు ముందుగానే పూర్తి సమాచారం అందించాలని, పోలింగ్ నిర్వహణ నుండి లెక్కింపు, ఫలితాల ప్రకటన వరకు ప్రతి దశను సక్రమంగా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు వరంగల్ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, డిప్యూటీ సీఈఓ వాసుమతి తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఆర్కే పురం రాయిన్బో ఫ్యూడబోల్ టీం నూతన కమిటీ ఎన్నిక

**మల్కాజిగిరి నీలగిరి వార్త**

రామకృష్ణాపురంలో సంక్షేమ సంఘంతో పాటు వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఉన్న లీడ్ లను రద్దు చేయడానికి మేము రెయిన్బో ఫుట్బాల్ టీం జనరల్ బాడీ సమావేశాన్ని సోమవారం నిర్వహించాము 1/2/2026 రోజున మేము ఒక కొత్త కమిటీని ఏర్పాటు చేశాము దీని ద్వారా ఏకగ్రీవంగా ఎన్నికైన కమిటీ సభ్యులు అధ్యక్షుడు శివకుమార్ ఉపాధ్యక్షుడు ఎస్.ఆర్ శివశంకర్ కార్యదర్శి ఎల్ దీనన్ కుమార్ జాయింట్ సెక్రెటరీ డి డెంజిల్ ట్రెజరర్ మరియు మేనేజర్ శ్యాంసుందర్ ఎం స్టాలిన్ కోచులుగా: డి నిరంజన్(డిమి) సి వినోద్ కుమార్ డిఎల్ శైలేష్ ఎం నరేష్ మరియు ఎం శైలేందర్ ఎన్నికైనారు.



# ఎన్నికల ప్రచారంలో స్పీడు పెంచిన సాహు శ్రీలత లక్ష్మి కాంత్

- 24 వ వార్డులో బీజేపీ అభ్యర్థి ఇంటింటి ప్రచారం

**తాండూరు,పిబ్రవరి 2 నీలగిరి వార్త:**

ఎన్నికల ప్రచారంలో బీజేపీ అభ్యర్థి సాహు శ్రీలత లక్ష్మి కాంత్ స్పీడు పెంచారు. తాండూరు మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా సోమవారం సాహు శ్రీలత లక్ష్మి కాంత్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలలో బీజేపీ జెండా ఎగుర వేయడం ఖాయమన్నారు. గత ఐదేళ్లలో వార్డులో ఎన్నో అభివృద్ధి పనులు చేయించడం జరిగిందని అన్నారు. మరో సారి వార్డు ప్రజలు బీజేపీ ని గెలుపిస్తే మరింత అభివృద్ధి చేయించి చూపిస్తామని అన్నారు.



ప్రచారంలో సాహు శ్రీలత లక్ష్మి కాంత్

నీలగిరివార్త

సంపాదకీయం

# మసిపూసి మారేడుకాయ !

మసిపూసి మారేడుకాయ చేయడమంటే ఇదే. దేశంలో ప్రజల ఆకలి బాధలను, పరిస్థితులను,రోదనలను పట్టించుకోకుండా బడ్జెట్ యధావిధిగా ప్రవేశ పెట్టారు. గత 9 ఏళ్లుగా నిర్మలా సీతారామన్ బడ్జెట్ వల్ల దేశంలో మార్పులు ఏమైనా వచ్చాయా అని చర్చిస్తే..వచ్చాయనే చెప్పాలి. దేశంలో ఆర్థిక మందగమనం సాగుతోంది. ప్రజల కొనుగోలు శక్తి తగ్గింధి. నిత్యాసవర వస్తువులతో పాటు అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగాయి. ముఖ్యంగా ఔషధాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. కోవిడ్ తరవాత ధరలను పరిశీలిస్తే 200 నుంచి 500 శాతం వరకు ఔషధాల ధరలు పెరిగాయి. సామాన్యునులు వైద్యం చేయించుకునే మాటెలా ఉన్నా..మందులు కొనుక్కుని వేసుకునే దిక్కులేకుండా పోయింది. మరి బడ్జెట్ ప్రగతిశీలమైతే ఇవన్నీ ప్రభావం చూపాలి. చూపడం లేదంటే బడ్జెట్‌తో ప్రజలకు ఒరిగిందేమీ లేదని గుర్తించాలి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో మార్పురావడం లేదు. ప్రజల చేతుల్లో డబ్బులు ఆడడం లేదు. సంపాదించింది తిండికి కూడా సరిపోవడం లేదు. ఇలా నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మరోసారి సామాన్యులను నిజంగానే వంచించింది. ఒకదాని తరువాత ఒకటిగా చోటుచేసుకుంటున్న అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలంటూ ఆర్థిక సర్వే చేసిన హెచ్చరికలను సైతం బేఖాతరు చేసింది. కొద్దిమంది కోటీశ్వరుల ప్రయోజనాలను రక్షించేదిగా మాత్రమే బడ్జెట్ ఉంది. వరుసగా తొమ్మిదవసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తన ప్రసంగంలోఘనంగా చెప్పిన 'సంస్కరణల ఎక్స్‌ప్రెస్' నిర్దాక్షిణ్యంగా సగటుజీవి పైనుండి దూసుకెళ్ళింది. ఫలితం 53,47,315 కోట్ల రూపాయల బడ్జెట్ సామాన్యులను ప్రమాదంలోకి నెట్టింది. కార్పొరేట్లకు, కోటీశ్వరులకు రాయితీలు, వరాల వర్షం కురిపించి నప్పుడు గుర్తుకురాని ఆర్థిక క్రమశిక్షణ కార్మికులకు, రైతులకు, వ్యవసాయ కూలీలకు, మధ్య తరగతి ప్రజానీకానికి మాత్రం గుర్తు చేశారు. దేశంలోని కోటానుకోట్ల జనానికి మేలు చేసేదిలా బడ్జెట్ లేదన్నది ముమ్మాటికీ నిజం. ప్రతిపక్ష సభ్యులు మొదలు, ఆర్థిక సంస్కరణ అభిలాషులు సైతం దీనిని అంగీకరిం చారు. ఫలితంగా వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్యం, ఆరోగ్యం, సామాజిక సంక్షేమం ఇలా ఒకటేమిటి?అన్ని రంగాల సాధారణ ప్రజానీకానికి సంబంధించిన పథకాల కేటాయింపుల్లో కోతలు పడ్డాయి. చివరికి, మహిళా సంక్షేమం, అభివృద్ధి కోసం కేటాయించే 'జెండర్ బ్జడెట్'కూ నిధులలోనూ కోత పెట్టడం మోడీ సర్కారు తీరుకు నిదర్శనం. దీంతో రానున్న రోజుల్లోనూ నిరుద్యోగం, అధికధరలు, జీవన వ్యయాలు పెరగడం, ఉపాధి కోత వంటి కష్టాలు తప్పవన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. కేంద్రబడ్జెట్‌లో సామాన్యులకు నేరుగా ప్రయోజనం కల్పించే చర్యలు పెద్దగా లేవు. గత ఏడాదిలో ఆదాయ పన్ను, జీఎస్టీల్లో భారీ కోతలతో ఉపశమనం కల్పించిన ప్రభుత్వం ఈసారి వాటి జోలికి వెళ్లలేదు. అయితే పలు విభాగాల్లో మినహాయింపు లను ఇవ్వడం ద్వారా పరోక్షంగా సాయం చేసేందుకు ప్రయత్నించినట్లు చెప్పుకుంది. అయితే అది ఏమేర ప్రతిఫలిస్తుందన్నది చూడాలి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో.. మధ్య తరగతి వారు, చిన్న ఇన్వెస్టర్లకు పలు అంశాల్లో మినహాయింపులను ప్రకటించారు. వ్యవసాయం, విద్య, చిన్న పరిశ్రమలు, ఆరోగ్య రంగం, ÷నాన్షియల్ మార్కెట్లు, ఐటీ రంగం, రవాణా మౌలిక వసతులు, పర్యాటకం, క్రీడా రంగాల ద్వారా సామాన్యులకు పరోక్షంగా ప్రయోజనం కల్పించే చర్యలను మంత్రి వెల్లడించారు. పోటీతత్వం పెంచడంతోనే ఆర్థికవృద్ధిని వేగవంతం చేయగలమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఉత్పాదకతను, పోటీతత్వాన్ని పెంచడం ద్వారా నిలకడగల ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడం, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం, వారి సామర్థ్యాలను మెరుగుపరచడం, ప్రతి కుటుంబం, సమాజం, ప్రాంతం వృద్ధికి వనరులు, అవకాశాలను పొందేలా చూడటం అనే మూడు 'కర్తవ్యాలు'ను ప్రభుత్వం చేపట్టిందని మంత్రి పేర్కొన్నా.. గత 9 ఏళ్లుగా ఇవేమీ కనిపించడం లేదు. ఏటా కొత్తకొత్త ప్రకటనలతో మభ్య పెట్టడం సాధ్యం కాదని పాలకుల తెలుసుకుంటే మంచిది. ఈ కర్తవ్యాలను సక్రమంగా నెరవేర్చడానికి సంస్కరణల ఎక్స్‌ప్రెస్ వేగంగా ముందుకు సాగుతుందని వ్యాఖ్యానించారు. గత 12ఏళ్ళుగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల ఫలితమే ఈనాటి అనిశ్చిత పరిస్థితుల్లో కూడా నిలకడగల వృద్ధిని, ఆర్థిక సుస్థిరతను సాధించగలిగామని నిర్మలమ్మ చెప్పుకున్నారు. అయితే ఈ లెక్కలు దేనిని బేరీజు వేసుకుని చెప్పారన్నది అర్థం కావడం లేదు. గ్రామాలకు వెళితే ప్రజల జీవన పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలుస్తాయి. వారికి ఇంకా ఉచిత బియ్యం అందిస్తున్నామంటే, వారి అర్థిక పరిస్థితిని గమనించవచ్చు. రైతులు ధాన్యం పండిస్తున్నా గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. తిండి గింజలు కొనుక్కోలేక సామాన్యులు విలవిల్లాడుతున్నారు. అయితే కేన్సర్ పేషెంట్లకు ఊరట కలిగించేలా కీలక నిర్ణయం తీసుకున్నారు. కేన్సర్ చికిత్స కోసం విదేశాల నుంచి దిగుమతి చేసుకునే అత్యావశ్యక ఔషధాలపై దిగుమతి సుంకాన్ని మినహాయిస్తారు. దీనిలో భాగంగా 17 రకాల ఔషధాలు ధరలు తగ్గుతాయి. అరుదైన వ్యాధుల చికిత్సకు ఉపయోగించే మరో ఏడు కీలక ఔషధాలపై కూడా దిగుమతి సుంకాలు తగ్గుతాయి.

# జీతాలు చెల్లించాలని పంచాయతీ కార్యాలయం ముందు కార్మికుల నిరసన

## - మద్దతు తెలిపిన సిపిఐ నాయకులు

నీలగిరి వార్త పిబ్రవరి 02, పినపాక ప్రతినిధి.

మణుగూరు మండలం సమితి సింగారం గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు సోమవారం ఉదయం పంచాయతీ కార్యాలయం గేటు ముందు కూర్చొని తమ నిరసన కార్యక్రమాలు నిర్వహించారు..కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలి, మమ్మల్ని ప్రభుత్వం ఆదుకోవాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా సమితి సభ్యులు జంగం మోహన్ రావు ,మండల కార్యదర్శి జక్కుల రాజబాబు, పట్టణ కార్యదర్శి దుర్గాల సుధాకర్ రైతు సంఘం జిల్లా నాయకులు మంగి వీరయ్య వార్డు మెంబర్లు వెంకటేశ్వర్లు వేరుపుల నరేష్ తదితరులు హాజరై పంచాయతీ కార్మికులకు తమ సంపూర్ణ మద్దతు తెలియజేశారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సమితి సభ్యులు జంగశీ మోహన్ రావు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ లు మండల కార్యదర్శి జక్కుల రాజబాబు లు మాట్లాడుతూ.... మణుగూరు మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అయినటువంటి సమితి సింగారం పంచాయతీలో 33 మంది కార్మికులు పనిచేస్తున్నారని, వీరిలో కొంతమందికి 11 నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని, మిగిలిన వారికి మూడు నెలలుగా జీతాలు చెల్లించడం లేదని, అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్నటువంటి వీరికి జీతాలు ఇవ్వకపోవడం వల్ల ఇల్లు గడిపే పరిస్థితి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని కనీసం పిల్లల చదువులు, కూడా చదివించుకోలేక నానా అవస్థలు పడుతున్నారని, ఎన్నిసార్లు అధికారులకు చెప్పినా ఎవరు పట్టించుకోవడంలేదని 11 నెలలుగా పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు రావడంలేదని మా జీతాలు మాకు ఇప్పించండి అని అధికారులకు వేడుకుంటే. చేస్తే చేయండి లేకపోతే మానుకోండి అనే విధంగా వారు మాట్లాడుతున్నారని, అధికారులు ఈ విధంగా పనిచేయించుకొని జీతం అడిగితే ఇష్టానుసారంగా మాట్లాడడం సరైన పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనా వారు సమస్యలు జీతాలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వ అధికారులు పట్టించుకోవాలని వారి




డిమాండ్ చేశారు. వారికి రావాల్సినటువంటి అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. మేజర్ పంచాయతీ మణుగూరులో అందరూ ఇంటి పనులు చెల్లిస్తున్నారని పనిచేసే పారిశుధ్య శుభ్రం చేసే కార్మికులు ,మంచినీరు అందించే కార్మికులు, వీధి లైట్లేసే కార్మికులకు కనీసం జీతభత్యాలు ఇవ్వకపోతే వారు ఎలా బతుకుతారని వారు ప్రశ్నించారు. రెక్కాడితే గాని డొక్కాడని పేద కార్మికులు గొంతెమ్మ కోరికలు అడగడం లేదని, వారు పని చేస్తున్న శ్రమకు తగ్గ ఫలితం వేతనం ఇవ్వాలని, వారి న్యాయమేనా కోరికలు తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, వారిని చిన్నచూపు చూడడం తగదన్నారు. కార్మికులను పని చేయిస్తున్న ప్రభుత్వం, అధికారులు ,మరి వారు మంచి కూడా చూడాల్సిన బాధ్యత లేదా అని వారన్నారు. పంచాయతీ కార్మికులు చేస్తున్న ఆందోళనకు సిపిఐ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని భవిష్యత్తులో వీరి జీతాలు వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో వారికి మద్దతుగా నిలుస్తామన్నారు...ఈకార్యక్రమంలో సమితి సింగారం గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# పూరి లో జరిగిబోయే బి ఎం ఎస్ జాతీయ మహా సభలను విజవంతం చేయండి

## బి ఎం ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షలు పప్పుల సురేష్

కరీంనగర్ నీలగిరి వార్త

ఒడిస్సా రాష్ట్రం పూరి లో ఈనెల 6 నుండి 8 వరకు జరగబోయే బి ఎం ఎస్ జాతీయ మహా సభలను విజవంతం చేయాలని బి ఎం ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్ పిలుపునిచ్చారు.కరీంనగర్ లో బి ఎం ఎస్ ఆర్ ఏ కార్యాలయం లో సోమవారం రోజున బి ఎం.ఎస్ నేతల ముఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథి గా హాజరైన పప్పుల సురేష్ మాట్లాడుతూ భారతీయ మజ్దూర్ సంఘ్ జాతీయ మహా సభలను విజవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. దేశ నలు మూలల నుండి 2500 మంది ప్రతినిధులు , వివిధ దేశాల నుండి విదేశీ ప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు.. బిఎంఎస్ ప్రపంచం లో అతి పెద్ద స్వతంత్ర కార్మిక సంఘం కాబట్టి కార్మికుల శ్రేయస్సు కోసం మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కార్మికుల సంస్కరణల గురించి పలు చర్చలు జరిపి తీర్మాణాలు చేసే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్, నాయకులు ఆముదుర్తి రవి, శ్రీనివాస్, రంజిత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం భారతీయ మెడికల్ అండ్ సేల్స్ రిప్రెసెంటేటివ్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా కన్వీనర్ గా బొప్పరాతి రవితేజ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ మెడికల్ రిప్రెసెంటేటివ్స్ సమస్యల సాధన కోసం కృషి చేస్తానన్నారు. నా ఎన్నిక కు సహకరించిన బి ఎం ఎస్ నాయకులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు.




# గుర్రాల స్వప్న శ్రీనివాస్ ఇంటింటా ప్రచారం!!

## - కారు గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించండి

సుల్తానాబాద్, ఫిబ్రవరి-02 నీలగిరి వార్త

రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పద్నాలుగవ వార్డు నుండి బి ఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గుర్రాల స్వప్న శ్రీనివాస్ మంగళవారం వార్డులో ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా తిరిగి ఓటర్లను అభ్యర్థించారు. గతంలో తాము కౌన్సిలర్ గా ఈ వార్డు ప్రజలకు ఎంతో అభివృద్ధి చేసి చూపించామని, మరొకసారి అవకాశం కల్పిస్తే పద్నాలుగవ వార్డును అన్ని రంగాల్లో సుందరంగా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. గత పది సంవత్సరాలలో బి ఆర్ఎస్ పాలనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని సంక్షేమ పథకాలు అమలు చేసి ఆదర్శంగా తీర్చిదిద్దారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇచ్చిన హామీలను విస్మరించి పబ్బం గడుపుకుంటుందని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి మోసం చేశారని, మహిళలకు ఇచ్చిన హామీని నెరవేర్చలేదని రెండు వేల ఐదు వందలు ఏ ఒక్క మహిళలకు ఇవ్వలేదని, కల్యాణ లక్ష్మికి తులం బంగారం ఇవ్వలేదని ఆటో డ్రైవర్లను బజార్ల పడవేశారని, విద్యార్థులకు స్కూటీలు ఇస్తానని హామీలు ఇచ్చి ప్రజలను మభ్య పెట్టడని తెలిపారు.. ఈ ఒక్క అవకాశం ఇచ్చి మమ్మల్ని ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు..



# షిర్డీ సాయిబాబా 13వ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం

నీలగిరి వార్త పిబ్రవరి 02,పినపాక ప్రతినిధి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం బయ్యారం గ్రామంలో సోమవారం నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయం 13వ వార్షికోత్సవ మహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన భక్తి కార్యక్రమాల్లో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వయంగా పాల్గొని భక్తులకు అన్నదానం చేసి సేవాభావాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో బయ్యారం సర్పంచ్ వాగబోయిన చందర్ రావు, ఉప సర్పంచ్ గంగిరెడ్డి సందీప్ రెడ్డి , సీతంపేట సర్పంచ్ పోతినేని శివశంకర్ , భూపాలపట్నం సర్పంచ్ స్వప్న , బండారి సాంబశివరావు , అరె నవీన్ కుమార్ , కంది సుబ్బారెడ్డి , గంగిరెడ్డి వెంకట్ రెడ్డి , గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , గంగిరెడ్డి సంజీవరెడ్డి , ఉడుముల లక్ష్మా రెడ్డి తదితర ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మూడోవసారి ఎన్నికైన వెన్న అశోక్ ను సన్మానించిన మత పెద్దలు

నీలగిరి వార్త ఫిబ్రవరి 02,పినపాక ప్రతినిధి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం చింతిర్యాల పంచాయితీ కి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ ఎస్సీ సెల్ నియోజక వర్గ అధ్యక్షులు వెన్న అశోక్ కుమార్ వరుసగా మూడు సార్లు గెలిచి ఆ పంచాయితీ కి ఉప సర్పంచ్ గా సేవలు అందిస్తున్నాడు.. ఈ సందర్భంగా అమెర్ధ సీ.ఎస్.ఐ చర్చ్ లో బేతం జయరాజు ఆధ్వర్యంలో చింతిర్యాల కాలనీ గ్రామపంచాయతీకి మూడుసార్లు ఉప సర్పంచ్ గా ఎన్నికైన వెన్న అశోక్ కుమార్ తో పాటు కళ్యాణపురం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గా ఎన్నికైన చల్లా రాజేష్ ని మరియు ఇటీవల హెవీ వాటర్ ప్లాంట్ మణుగూరు నందు పనిచేసి డిసెంబర్ 31వ తేదీన పదవీ విరమణ పొందిన యన్న అబెధన నాగు మరియు యాస చందు..ఈ మధ్యకాలంలో పోస్టల్ డిపార్ట్మెంట్లో ఉద్యోగం పొందిన సందర్భంగా వీరందరిని ఘనంగా సన్మానం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో సంఘం మత పెద్దలు ప్రెస్ బీటర్, ఆదాం అయ్యగారు, అమ్మగారు, మరియు మాల మహానాడు జిల్లా కార్యదర్శి ప్రధాన కార్యదర్శి కాలువ సంసోన్ మేకల భాస్కర్ పాస్టేట్ ట్రెజరర్ బేతం జయరాజు ఎడెల్లి కాంతారావు, గ్రామ పెద్దలు ఆమీన్ రాజు దేవకృప స్త్రీల మైత్రి మెంబర్స్ సంఘస్తులు మహిళలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికలో కాంగ్రెస్ గెలుపు పక్కా

- 9వ వార్డులో ప్రచారం చేసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు,పిభ్రవరి 2 నీలగిరి వార్త:**

మున్సిపల్ ఎన్నికలో కాంగ్రెస్ గెలుపు పక్కా అని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం తాండూరు మున్సిపాలిటీ పరిధిలోని 09వ వార్డు సాయిపూర్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్లోళ్ళ చైతన్య ప్రశాంత్ కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దారాసింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, నాయకులు మురళి గౌడ్, అబ్దుల్ రాహుఫ్, బంటు మల్లప్ప, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

# మున్సిపల్ ఎన్నికలో బిఆర్ఎస్ గెలుపు ఖాయం

- 9వ వార్డులో జోరుగా మాజీ వైస్ చైర్మన్ దీపా నర్సిములు ప్రచారం

**తాండూరు,పిభ్రవరి 2 నీలగిరి వార్త:**

మున్సిపల్ ఎన్నికలో బిఆర్ఎస్ గెలుపు ఖాయమని తాండూరు మున్సిపల్ మాజీ చైర్మన్, 9వ వార్డు అభ్యర్థి దీపా నర్సిములు అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం తాండూరు మున్సిపాలిటీ పరిధిలోని 09వ వార్డు సాయిపూర్ లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ అభివృద్ధి ఉందని, కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో చేసింది శూన్యమే అని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో అధిక స్థానాలు బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యకం చేశారు.


ప్రచారం చేస్తున్న దీపా నర్సిములు

# బీఆర్ఎస్ నేత ప్రవీణ్ పటేల్ అంత్యక్రియల్లో మాజీ ఎమ్మెల్యే

**తాండూరు,పిభ్రవరి 2 నీలగిరి వార్త :**

పెద్దెముల్ మండలం ఇందూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, మాజీ ఎంపీటీసీ ప్రవీణ్ పటేల్ అంత్యక్రియల్లో మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, సీనియర్ నాయకులు విఠల్ రెడ్డి ,బీఆర్ఎస్ పార్టీ తాండూరు మున్సిపల్ ఎన్నికల ఇంచార్జీ పంజుగుల శ్రీశైల్ రెడ్డి లు పాల్గొని భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ పటేల్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ కష్టకాలంలో పూర్తిగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



# షాద్‌నగర్ టౌన్ లెవెల్ చెస్ టోర్నమెంట్ 2026

- ఫిబ్రవరి 8 నా ఇండియన్ హైట్స్ పాఠశాల ప్రాంగణంలో నిర్వహణ
- బాలబాలికల ప్రతిభకు .... షాద్‌నగర్ టౌన్ లెవెల్ చెస్ టోర్నమెంట్ వేదిక.

**నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్ 02/02/2026**

షాద్‌నగర్ పట్టణంలో ఈ నెల ఫిబ్రవరి 8వ తేదీన ఇండియన్ హైట్స్ పాఠశాలలో టౌన్ లెవెల్ చెస్ టోర్నమెంట్ 2026 పాఠశాల ప్రిన్సిపల్ విశ్వేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించ నున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ విశ్వేశ్వర్ మాట్లాడుతూ చదరంగం క్రీడపై ఆసక్తి ఉన్న చిన్నారులు, యువ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభను వెలుగులోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ టోర్నమెంట్‌లో అండర్ 08, 10, 12, 14, 16 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలకు ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేయగా, ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.ఆసక్తి గల చెస్ క్రీడాకారులు ముందస్తుగా తమ సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలని సూచించారు. అదే విధంగా చివరి తేదీ ఫిబ్రవరి 6 వరకే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. మరిన్ని వివరాలు మరియు రిజిస్ట్రేషన్ కోసం 9133344664, 9346843126 నంబర్‌ను సంప్రదించాలని నిర్వాహకులు సూచించారు.ఈ పోటీలు విద్యార్థుల్లో మేధస్సు వికాసానికి, క్రమశిక్షణకు, నిర్ణయాత్మక శక్తి పెంపొందించడానికి ఎంతో దోహదపడతాయని, షాద్‌నగర్‌లో చెస్ క్రీడకు కొత్త ఉత్సాహం తీసుకొస్తాయని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# అలీ తలాబ్ చెరువు సుందరీకరణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అలీ తలాబ్ చెరువు సుందరికరణ పనులలో భాగంగా చేపడుతున్న గుర్రపు డెక్క తొల గింపు పనులకు డీసీ శ్రీమతి చాముం డేశ్వరి , కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు, జి హెచ్ ఎం సి అధికారులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ .ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ అలీ తలబ్ చెరువు సుందరికరణ, సంరక్షణ,అభివృద్ధి పనులు తుది దశలో ఉన్నవి అని, అలీ తలాబ్ చెరువు సుందరికరణ, సంరక్షణ,అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుంది అని, గుర్రపు డెక్క తొలగింపు పనులకు శంకు స్థాపన చేసుకోవడం జరిగినది అని, గుర్రపు డెక్క తొలగింపు పనులలో వేగం పెంచాలని,త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడలని, గుర్రపు డెక్క తొలగింపు ద్వారా దోమల బెడద తగ్గునని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. గుర్రపు డెక్క మళ్ళీ రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, గుర్రపు డెక్క తొలగింపు ద్వారా చెరువు కలుషితం కాకుండా, దోమల నిల్వ లేకుండా ఉంటుంది అని, అదేవిధంగా చెరువు సుందరికరణలో భాగంగా చెరువు కట్ట పటిష్టం పరిచేలా పునరుద్ధరణ , మురుగు నీరు చెరువు లో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ నిర్మాణం , అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం ,పునరుద్ధరణ పనులు, వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపడుతామని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలిపారు. చెరువు సంరక్షణ లో భాగంగా చెరువు చుట్టూ ఫెన్సింగ్ (కంచె) నిర్మాణం చెరువు యొక్క అలుగు నిర్మాణము , చెరువు సుందరికరణ పనులు చేపడుతున్నాం అని చెరువు సుందరికరణ, అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురా వాలని అధికారులకు తెలియచేశారు అదేవిధంగా ప్రణాళిక తో పనులు చేప ట్టాలని పి ఎ సి చైర్మన్ గాంధీ అన్నారు .అదేవిధంగా చెరువులను సంరక్షణిచడమే ధ్యేయంగా పనిచేస్తున్నాం అని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలిపారు. అదేవిధంగా అలీ తలాబ్ చెరువును సుందరవనం గా ,శోభితవర్ణం గా తీర్చిదిద్దుతామని, అదేవి దంగా చెరువు ల చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి చెరువు ల ను సంరక్షి స్తామని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియ చేశారు .చెరువుల వాకింగ్ ట్రాక్ నిర్మాణం గూర్చి అధికారులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది .త్వరిత



గతిన వాకింగ్ ట్రాక్ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావా లని పి ఎ సి చైర్మన్ గాంధీ అన్నారు . చెరువు అపరిశుభ్రం వలన పేరుకు పోయిన గుర్రపు డెక్క వలన దోమల పెరగడం వలన స్థానికులకు ఏర్పడుతున్న ఇబ్బందులను ,అనారోగ్యాలకు గురవడం స్థానికులు పలుమార్లు ఎమ్మెల్యే కి పిర్యాదు చేయడం వలన దీనికి స్పందించిన ఎమ్మెల్యే గాంధీ స్థానికులు పడుతున్న ఇబ్బందులను తొలగించడానికి ఈ రోజు గుర్రపు డెక్క తొలగింపు పనులకు శంకు స్థాపన చేసుకోవడం జరిగినది అని అదేవి ధంగా ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామని చెప్పడం జరిగినది , తామర పువ్వులను పెంచి కలుషితం కాకుండా చెరువును సుందరీకరి స్తామని ఎమ్మెల్యే గాంధీ చెప్పటం జరిగినది .చెరువులను సుందరీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తా మని ,చెరువులు కలుషితం కాకుండా , కబ్జాలకు గురికాకుండా చెరువులను పూర్తి స్థాయి లో సంరక్షిస్తామని , చెరువు చుట్టూ పెన్సింగ్ ఏర్పాటు చేసి వాకింగ్ ట్రాక్ ను ఏర్పాటు చేసి ,ప్రజలకు చక్కటి ఆహ్లాదక రమైన వాతావరణాన్ని అందిస్తామని, అలాగే నియోజకవర్గం లోని అన్ని చెరు వులను పూర్తి స్థాయిలో సుందరీకరిస్తామని చైర్మన్ గాంధీ గారు చెప్పటం జరిగినది చెరువుల పరిరక్షణకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని పి ఎ సి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగింది .ఈ కార్యక్ర మంలో జి హెచ్ ఎం సి అధికారులు ఈ ఈగోవర్ధన్ డి ఈ మౌనిక , వర్క్ ఇన్స్పెక్టర్ మహాదేవ్ మరియు నాయకులు ,కార్య కర్తలు, మహిళ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పొరపాట్లు లేకుండా ఎన్నికలు నిర్వహించాలి

- మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి

**తాండూరు,పిభ్రవరి 2 నీలగిరి వార్త :**

పొరపాట్లు లేకుండా ప్రెసిడింగ్ ఆఫీసర్స్ జాగ్రత్తలు తీసుకొని ఎన్నికలు నిర్వహించాలని తాండూరు మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి సూచించారు. సోమవారం ఆయన ప్రొసైంటింగ్ ఆఫీసర్స్ ట్రైనింగ్ కార్యక్రమశీ లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో విధులు నిర్వహించే ఎన్నికల సిబ్బంది ముందుగా ప్రిపేర్ అయ్యి ఎలాంటి తప్పులకు అవకాశం లేకుండా ఎన్నికల ప్రశాంతంగా జరిగేలా చూడాలని సూచించారు. శిక్షణలో ఇచ్చినటువంటి విషయాలను పాటించాలని ఆయన సూచించారు. శిక్షణ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డి, టీ ఓ టీ లు మూసావీర్ సంతోష్, బసవరాజ్, వీరేశం, తదితరులు పాల్గొన్నారు. పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తుల స్వీకరణ. మున్సిపల్ ఎన్నికల్లో విధులు నిర్వహించే అధికారులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగిం చుకునేందుకు శిక్షణకు వచ్చిన సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తులను సమర్పించారు. ఈ కార్యక్రమంలో నయా తాసిల్దార్ లలిత, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాఘవేందర్ల ఆధ్వర్యంలో దరఖాస్తులు స్వీకరించారు.




# పౌర్ణమి సందర్భంగా రామేశ్వరంలో అన్న ప్రసాద వితరణ

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్ 02/02/2026**

రంగారెడ్డి జిల్లా ఫరూక్నగర్ మండల్ రామలింగేశ్వర స్వామి దేవస్థానం రామేశ్వరంలో ప్రతినెల పౌర్ణమి సందర్భంగా ఆదివారం రోజు అన్నప్రసాదా వితరణ కార్యక్రమంలో భాగంగా ఈ పౌర్ణమి కు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగందే సురేష్ ఆధ్వర్యంలో గత 8 సంవత్సరాలుగా దిగ్విజయంగా నిర్వహించడం జరుగుతుంది,ఈ కార్యక్రమంలో ఫరూక్నగర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఎల్కుర్తి నారాయణ సామాజిక కార్యకర్త నీల రవీందర్ ఆగిరు విష్ణువర్ధన్, ఫరూక్నగర్ మండల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు అనుమారీ మురళీధర్, నెంబర్ షిప్ కమిటీ చైర్మన్ మాలిపేద్ది శ్రీనివాస్,గడ్డం ఆంజనేయులు పోల బాల్రాజ్ కక్కునూరు సంగమేష్ మేడం ఎ నరేష్ పూర్ణచందర్,గుడిపల్లి రవి,రఘు శివ కరుణాకర్ ప్రకాష్ వీరేష్, అశోక్,రవి, శశికాంత్ పంతులు, మహిళలు ఎల్కుర్తి వరలక్ష్మి, నీల ప్రవీణ, మాలిపేద్ది మాదవి,మహిళా మండలి సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.



# డ్వాక్రా మహిళా భవనానికి భూమి పూజ చేసిన ఎల్లకొండ సర్పంచ్ కొండలు యాదవ్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

ఎల్లకొండ గ్రామంలో డ్వాక్రా మహిళా భవనానికి భూమి పూజ చేసిన ఎల్లకొండ సర్పంచ్ కొండల్ యాదవ్ మహిళల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేసే వారి అభివృద్ధి బాటలను వేస్తున్నట్లు ఎల్లకొండ గ్రామ సర్పంచ్ కొండలు యాదవ్ పేర్కొన్నారు. నవాబు పేట్ మండలం ఎల్లకొండ గ్రామంలో డ్వాక్రా మహిళల సంఘం భవనానికి భూమి పూజ చేసి గ్రామస్తులతో కలిసి ఆయన భూమి పూజ చేయడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామంలో భవనాన్ని త్వరగా పూర్తి చేసి మహిళలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉండేటట్లు భవనాన్ని నిర్మిస్తానని పేర్కొన్నారు.



# అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం - జనవరి నెలలో 22 కేసులు నమోదు

- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**




జిల్లా వ్యాప్తంగా అక్రమ రవాణా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ జారీ చేసిన ఆదేశాలతో టాస్క్ ఫోర్స్ అధికారులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా కేవలం జనవరి నెలలోనే జిల్లా వ్యాప్తంగా మొత్తం 22 కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. ఇందులో ప్రధానంగా సహజ వనరుల దోపిడీని అరికట్టే క్రమంలో, అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లపై 14 కేసులు, అలాగే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎర్రమట్టిని తరలిస్తున్న ట్రాక్టరుపై ఒక కేసు నమోదు చేసి వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. పర్యావరణానికి ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్న నిషేధిత చైనా మాంజా విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచి 4 కేసులు నమోదు చేశామని ఆమె వివరించారు.అక్రమ రవాణానే కాకుండా సామాజిక రుగ్మతలపై కూడా టాస్క్ ఫోర్స్ బృందాలు గట్టి నిఘా ఉంచాయి. ఇందులో భాగంగా పేకాట స్థావరాలపై దాడులు చేసి ఒక కేసు, మాదకద్రవ్యాల నిరోధక చట్టం కింద ఒక కేసు, ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న కల్తీ ఆహార పదార్థాల విక్రయదారులపై ఒక కేసు నమోదు చేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఇదే విధంగా నిరంతరం తనిఖీలు కొనసాగుతాయని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా ప్రజలు, పోలీసులకు సహకరించాలని, ఎక్కడైనా చట్టవ్యతిరేక పనులు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని ఎస్పీ స్నేహ మెహ్రా తెలియజేయడం జరిగింది.

# వికారాబాద్‌లో ఘోర రోడ్డు ప్రమాదం తండ్రీకొడుకుల మృతి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



వికారాబాద్ సమీపంలోని అటవీ ప్రాంతంలో సోమవారం ఉదయం జరిగిన ఒక ఘోర రోడ్డు ప్రమాదం ఒక నిండు కుటుంబాన్ని చిదిమేసింది జెసిబిని తరలిస్తున్న ట్రక్కు అతివేగంతో దూసుకొచ్చి బైక్ , స్కూటీని బలంగా ఢీకొనడంతో తండ్రీకొడుకులు ప్రాణాలు కోల్పోయారుధరూర్ మండలం కొండాపూర్ కు చెందిన లాలయ్య అనే వ్యక్తి తన ఆరేళ్ల కుమారుడు కృతిక్ తో కలిసి బైక్‌పై వెళ్తుండగా, వెనుక స్కూటీపై భార్య, కుమార్తె వస్తున్నారు. ఈ క్రమంలో జెసిబి లోడ్‌తో వెళ్తున్న ఒక ట్రక్కు వీరిని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆరేళ్ల బాలుడు రిత్విక్ అక్కడికక్కడే మృతి చెందగా, తండ్రి లాలయ్య తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. స్కూటీపై ఉన్న తల్లి, కూతురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. సమాచారం అందుకున్న వికారాబాద్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. వికారాబాద్ పట్టణ సిఐ రఘు కుమార్ మాట్లాడుతూ.. ట్రక్కు డ్రైవర్ అతివేగమే ప్రమాదానికి ప్రధాన కారణమని ప్రాథమికంగా నిర్ధారించారు. డ్రైవర్ మద్యం సేవించి వాహనం నడిపినట్లు అనుమానిస్తున్నామని, అతనికి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించిన అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు.వికారాబాద్ అటవీ ప్రాంతంలో ఉదయం వేళల్లో పొగమంచు దట్టంగా కురుస్తుందని, దీనివల్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని తక్కువ వేగంతో ప్రయాణించాలని సూచించారు

# జెబిఎమ్ డ్రైవర్ లను వేధిస్తున్న యూనివర్సల్ ఆపరేషనల్ మేనేజర్

- విలేకరుల సమావేశంలో డ్రైవర్లు, సిబ్బంది ఆవేదన

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**



జెబిఎమ్ బస్సులలో పనిచేసే డ్రైవర్ లను జెబిఎమ్ సంస్థ కు సంబంధించిన సూర్యాపేట యూనివర్సల్ ఆపరేషన్ మేనేజర్ వేధింపులకు గురిచేస్తున్నాడని, సమస్యలు తెలియజేస్తే చాట్ కంట్రోలర్ కు చెప్పి డ్యూటీ లు వేయవద్దని గ్రూప్ నుంచి తొలగించమని విధులకు రావద్దని బెదిరింపులకు గురి చేస్తున్నాడని పలువురు సిబ్బంది, డ్రైవర్ లు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం నాడు ఆర్టీసి డిపో వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో జెబిఎమ్ ఎలక్ట్రికల్ బస్సు డ్రైవర్ లు, సిబ్బంది మాట్లాడుతూ డ్రైవర్ లకు ఐడి కార్డులు ఇవ్వడంలేదని, వేతనం ఎంత ఇస్తారో చెప్పడం లేదని, ఎలక్ట్రిక్ బస్సులకు హారన్ కూడా తక్కువగా ఉంటుందని దానివల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని బస్సు లకు ఏదైనా డ్యామేజ్ జరిగితే డ్యామేజ్ కి సంబంధించిన అమౌంట్ ను డ్రైవర్ల దగ్గర వసూలు చేసి జేబీఎం సంస్థకు చెల్లించకుండా తిరిగి డ్రైవర్ల వేతనాల్లో కోత విధిస్తున్నారని ఆరోపించారు. నెలలో 13 డ్యూటీలు చేసిన వారికే వీక్లీ ఆఫ్ ఇస్తున్నారని చేయని వారికి వేతనాల్లో కోత విధిస్తున్నారని చెప్పారు. వేతనం మొదట్లో 26 వేల వేతనం అని చెప్పారని ప్రస్తుతం 20, వేల వేతనమే ఇస్తున్నారని, పీఎఫ్ యాడ్ చేయడం లేదని, కనీసం బస్సు పాస్ సౌకర్యం కూడా కల్పించడం లేదని వాపోయారు. సూర్యాపేట డిపోలో 79 ఎలక్ట్రికల్ బస్సుల గాను సుమారు 250 మంది అవుట్సోర్సింగ్ ప్రాతిపదికన డ్రైవర్లుగా విధులు నిర్వహిస్తున్నారని, చాలామంది డ్రైవర్లు విధుల నుంచి తొలగిస్తారనే భయంతో బయటకు రావడంలేదని తెలిపారు. చార్టులో సీనియర్ల కు ప్రాధాన్యత ఇవ్వకుండా జూనియర్లకు ప్రాధాన్యత ను ఇస్తున్నారని ఇది సబబు కాదని ఆరోపించారు. కార్యక్రమంలో సిబ్బంది సైమన్, చైతన్య, అనుదీప్, డ్రైవర్లు నాగరాజు, ప్రవీణ్ కుమార్, నరేష్, మహేష్, మహేష్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వ సెలవు దినముగా ప్రకటించాలి

**దేవరకొండ నీలగిరి వార్త**



గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఈనెల 15న జరగనున్నందున ప్రభుత్వం అధికారికంగా సెలవు దినముగా ప్రకటించాలనిబంజారా సేవా సంఘం యూత్ ప్రెసిడెంట్ మీసేవ రమేష్ నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేసే గిరిజన ఉద్యోగులు సేవాలాల్ జయంతి రోజున సెలవు దినముగా లేకపోవడంతో వివిధ కార్యక్రమాలలో పాల్గొనేటువంటి అవకాశం లేకుండా పోతుందని ఆయన అన్నారు. విద్యార్థులు ఉద్యోగులు గిరిజనులు సాంప్రదాయంగా జరుపుకునేటువంటి శ్రీ సంత్ సేవా లాల్ మహారాజ్ జయంతి సెలవు దినముగా ప్రకటించాలని ఆయన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు .

# నరసింహపురంగ్రామవిద్యుత్ సమస్యలను పరిష్కరించాలని

- విద్యుత్తు డీ.ఈ. కి.వినతిపత్రం అందజేసిన" సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ.

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త:**

**ఫిబ్రవరి 02**

మునగాల:హుజూర్నగర్ డివిజన్ విద్యుత్ డీఈ వెంకటకృష్ణయ్యకు. మండలపరిధి లోని నర్సింహాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ. గ్రామంలో,జనావాసాల మధ్య ఉన్న సింగల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్లను. వేరే చోటకు మార్పు చేయాలని. అలాగే. గతంలో విద్యుత్ స్తంభాలను ఏర్పాటుచేసి వాటికి. విద్యుత్తు తీగలను ఏర్పాటు చేయని. వాటికి నూతనంగా విద్యుత్ తీగలను ఏర్పాటు చేయాలని.అవసరమైన చోట. మధ్య మధ్యలో.విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని. గ్రామంలో. ఎస్సీ కాలనీ నుంచి వైకుంఠధామం వరకు ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలకు సరఫరా లేనందున.దానిని పునరుద్ధరించాలని.గ్రామంలో వివిధ వార్డులలో నూతనంగా కొత్తగా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని. వినతి పత్రంలో కోరారు అదేవిధంగా విధి నిర్వహణలో అలసత్వం,నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్న సంబంధిత మండల ఏఈ మరియు క్షేత్రస్థాయి సిబ్బంది తీరు మార్చుకునేలాగా.వారికి. హెచ్చరికలు జారీచేయాలని. ఇకనుంచి గ్రామంలో విద్యుత్తుకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న సకాలంలో స్పందించి. తగిన విధంగాచర్యలు చేపట్టాలని.వినతి పత్రంలో. కోరినట్లు సత్యనారాయణ తెలిపారు. ఈసందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ, మండల ఏ.ఈ. స్థానిక ప్రజాప్రతినిధులు,విద్యుత్తు సమస్యలను వారి దృష్టికి తీసుకువస్తే.వెంటనే స్పందించాలని. అవకాశం ఉన్నంతవరకు త్వరితగతిన పరిష్కరించాలని.ఇకనుంచి అయినా.స్థానిక అధికారులు లు తీరు మార్చుకోవాలని.



నిర్లక్ష్యపు వైఖరిని విడనాడాలని. పై స్థాయి అధికారులను చూసైనా మారాలని.హితవు పలికారు స్పందించిన. డీఈ. అవకాశం ఉన్నంతవరకు గ్రామంలో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించా లని అక్కడే ఉన్న. సంబంధిత ఏ.ఈ. కి ఆదేశాలు ఇచ్చారని. సర్పంచ్ వేమూరి సత్యనారాయణ, ఒక ప్రకటనలో తెలిపారు.తదుపరి డి.ఈ.నిశాలువాతో. సన్మానించినట్లు. ఆయన తెలిపారు.

# యువకుడు ఆత్మ హత్య

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**



దామరచర్ల మండలం కొండ్రపోలు గ్రామానికి చెందిన భూక్య గణేష్ అను యువకుడు కొండమల్లేపల్లి లో నివాసం ఉంటున్నాడు. ఇతనికి అను శ్రీ అను ట్రాంజెండర్ తో పరిచయం ఏర్పడి ప్రేమగా మారింది. వాళ్ళు ఇరువురు కొండమల్లేపల్లి లోనే నివాసం ఉంటున్నారు. అయితే అనుశ్రీ వేరే వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుంది అని గణేష్ కు అనుమానంతో గణేష్ కి మరియు అను శ్రీ ఇద్దరికీ గత మూడు నెలల నుండి గొడవలు జరుగుతున్నాయి. ఇట్టి విషయాన్ని మనసులో పెట్టుకొని భూక్య గణేష్ తేదీ 31.01.2026 శనివారం సాయంత్రం ఆరు గంటల సమయంలో గడ్డి మందు త్రాగాడు. వెంటనే అతనిని పంజాగుట్టలోని నిమ్స్ హాస్పిటల్లో చేర్పించి చికిత్స అందించగా, చికిత్స పొందుతూ నిన్న తేదీ 01.2. 2026 ఆదివారం రాత్రి సుమారు 11: 55 నిమిషాలకు గణేష్ చనిపోయినాడు. ఇట్టి విషయంపై విచారణ జరిపించమని మృతిని తల్లి అయిన భూక్య భూలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనది అని కొండమల్లేపల్లి ఎస్ ఐ రమేష్ తెలిపారు.

# గంగమ్మ జాతరలో పాల్గొన్న మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ ఫిబ్రవరి 2**

కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారు తల్లి, యాదవుల ఆరాధ్య దైవం, ఇలవేల్పు అయినవేములపల్లి గంగమ్మ తల్లి జాతరకు రావడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు అనంతరం అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు .అయన వెంటబీఆర్ఎస్ వేములపల్లి మండల నాయకుడు చిర్ర మల్లయ్య యాదవ్, వేములపల్లి సర్పంచ్ పుట్టల సందీప్ కుమార్, నిమ్మల నవీన్ రెడ్డి, బీఆర్ఎస్ గోగువారిగూడెం గ్రామశాఖ అధ్యక్షులు మట్టిపల్లి మట్టయ్య యాదవ్, యాదవ సంఘం నాయకులు చెగొండి మురళి యాదవ్,తదితరులు పాల్గొన్నారు.



# ప్రచారం ప్రారంభించిన సిపిఎం పార్టీ జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు ములకలపల్లి రాములు'

- ప్రజా గొంతుక ప్రజా సమస్యలపై పోరాడుతున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించండి
- "సిపిఎం పార్టీజిల్లా కార్యదర్శివర్గసభ్యులు ములకలపల్లి రాములు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త:**

**ఫిబ్రవరి 2**

మునగాల:ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సిపిఎం పార్టీని కోదాడ మున్సిపాలిటీలో గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ములకలపల్లి రాములు విజ్ఞప్తి చేశారు,సోమవారం మున్సిపాలిటీ పరిధి లోని 12వ వార్డులో పోటీ చేసిన కుక్కడప్పు నలిని ప్రసాద్ గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. 9వ వార్డులో పోటీ చేసిన మిట్టగడుపుల ముత్యాలు, 8 వార్డులో పోటీచేసిన నక్క కుమారి,ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని,విజ్ఞప్తి చేశారు. సిపిఎం పార్టీ ఎల్లప్పుడు కార్మిక కర్షక ఉద్యోగ ఉపాధ్యాయ పేదల ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతుందని వారన్నారు ఈ మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజా గొంతుకైనా సిపిఎం ను గెలిపించాలని కోరారు, కోదాడలో మున్సిపాలిటీ పరిధిలో అపరిష్కృతంగా ఉన్నటువంటి సమస్యల కోసం పోరాడతామని వారన్నారు,ఈఎన్నికల్లో



డబ్బు. మద్యం పంపిణీ చేసే పార్టీలను ఓడించాలని వారు పిలుపునిచ్చారు, ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, సిపిఎం జిల్లా కమిటీసభ్యులు ఎస్ కే సైదా, బెల్లంకొండ సత్యనారాయణ, రాపోలు సూర్యనారాయణ, అలసగాని బ్రహ్మయ్య సిపిఎం పట్టణనాయకులు కర్ణ కోటి, నవీన్, గొర్రె ముచ్చు మరియు నక్క గోపి, వేమ నారాయణ, జంగపల్లి శ్రీను, వెలిది పద్మావతి, నక్క నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే వాడు కరువాయే

- ఆప్ మునుగోడు నియోజకవర్గం ఇంచార్జి దువ్వ నవీన్

**నీలగిరి వార్త/ నల్గొండ / ఫిబ్రవరి 2**

ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ పంచన చేరే నాయకులు ఉన్నంత కాలం ప్రజా స్వామ్యంలో సామాన్య ప్రజానీకానికి న్యాయం జరగదని ఆమ్ ఆద్మీ పార్టీ మునుగోడు నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ దువ్వ నవీన్ పత్రికా విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో దువ్వ నవీన్ మాట్లాడుతూ ఈ విధంగా నాయకులకి అధికారదాహంతో పార్టీలు మారడంలో వున్న శ్రద్ధ, ప్రజా సమస్యలపై ప్రశ్నించే నైజం వారికి లేదని అన్నారు. అందుకే ప్రజలు విసుగు చెంది ఓటు ఎవరికి వేస్తే,ఏముంది?? అని అనుకుంటున్నారు అని అయన అన్నారు. అదే విధంగా అయన మాట్లాడుతూ ఓటర్లు, ఓటు తమ చేతుల్లో ఆయుధం కాదని, అది నాయకులు చేతుల్లో ఆయుధంగా మారిందని తెలుసుకున్నారు అని ఆవేదన వ్యక్తం చేసారు.



# 29వ వార్డులో డబ్బికార్ మల్లేష్ గెలుపుకు కృషి చేద్దాం

- మాజీ ఎమ్మెల్యే జులకంటి రంగారెడ్డి, యువనేత సిద్ధార్థలి

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ ఫిబ్రవరి 2**

స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని 29వ వార్డు మిత్రపక్షాల ఉమ్మడి అభ్యర్థి డబ్బికార్ మల్లేష్‌కు మద్దతుగా భారీ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జులకంటి రంగారెడ్డి, యువనేత సిద్ధార్థ పాల్గొని ఇంటింటికీ వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా జులకంటి రంగారెడ్డి మాట్లాడుతూ: "ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే సమర్థవంతమైన నాయకుడు డబ్బికార్ మల్లేష్. 29వ వార్డు అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన మరియు ప్రజలకు పారదర్శకమైన పాలన అందించడమే లక్ష్యంగా మా పోరాటం సాగుతోంది, అని ఆయన పేర్కొన్నారు.యువనేత సిద్ధార్థ మాట్లాడుతూ: బంగారుగడ్డ (29వ వార్డు) సమగ్ర అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో మిత్రపక్షాల అభ్యర్థి డబ్బికార్ మల్లేష్ కి ఓటు వేసి, భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రజల ఆశీర్వాదంతో ఈ ఎన్నికల్లో మిత్రపక్షాల అభ్యర్థి ఘనవిజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేస్తున్నాం," అని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణించాలి

- కోదాడలో షటిల్ కోర్టు ప్రారంభం రాష్ట్ర స్థాయి పోటీలే లక్ష్యం

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 2**

మునగాల:మార్చి నెలలో ఖమ్మంలో జరిగే విశ్రాంత ఉద్యోగుల రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో రాణించి ప్రథమ స్థానంలో నిలవాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనం పక్కన ఖాళీగా ఉన్న స్థలంలో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు సన్నద్ధమయ్యేలా ఏర్పాటుచేసిన షటిల్, టెన్నికాయిట్ కోర్టులను రిబ్బన్ కట్ చేసి ఆయన ప్రారంభించారు. షటిల్, టెన్నీకాయిట్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఈ కోర్టును సద్వినియోగం చేసుకొని రాష్ట్ర స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు,రఘు వరప్రసాద్, వీరబాబు, జానయ్య, భ్రమరాంబ, యజ్దాని, బిక్షం, భూపాలరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, బాలేమియా, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి అర కొర నిధులతో అన్యాయం

- జిల్లా ప్రధాన కార్యదర్శి, టి వెంగళరావు...

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం**



ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం ప్రతి సంవత్సరం కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని టీ.పి.టి.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి. వెంగళరావు అన్నారు. సోమ వారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు...కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి కేటాయింపులు తగిన మొత్తంలో జరగడం లేదు. ఈ సంవత్సరం 53.5 లక్షల కోట్ల మొత్తం బడ్జెట్లో విద్యకు కేటాయించిన నిధులు కేవలం 1,39,289 కోట్లు ఇది మొత్తం బడ్జెట్లో కేవలం 2.6 శాతం మాత్రమే. ఎన్ని ప్రసంగాలు చేసిన క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించేటువంటి పిల్లలకు గుణాత్మకమైన నాణ్యమైన విద్యను అందించడంలో ఈ నిధులు ఏమాత్రం సరిపోవు. పేద మధ్యతరగతి ప్రజలకు విద్యా అందని ద్రాక్షా గానే మిగిలిపోతుంది.విద్యారంగానికి అరకొర నిధులు కేటాయించడం వలన విద్యారంగానికి పెద్ద మొత్తంలో నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నది. ఊదరగొట్టే ప్రసంగాలు ఇస్తున్న పాలకులు, విద్యారంగం పట్ల బడ్జెట్లో సవతి తల్లి ప్రేమను కనబరుస్తున్నారు. బడ్జెట్ కేటాయింపులు లేకుండా బడ్జెట్ పట్ల ప్రసంగాలు ఎన్ని చేసినా పేదలకు విద్య అందడం చాలా కష్టం. గత సంవత్సరము కేటాయింపు2.6 కంటే ఈ సారి ఏమాత్రం పెరుగుదల లేకపోవడం గమనార్హం . ప్రపంచంలో వస్తున్నటువంటి మార్పులకు ,శాస్త్రీయ, సాంకేతిక, విద్యను బలోపేతం చేయడంలో ఇలాంటి విద్యారంగ బడ్జెట్ దీనికి సరిపోనిది.ఇప్పటికైనా పాలకులు బడ్జెట్లో విద్యకు మరింత నిధులు కేటాయింపులు జరగాలని తెలంగాణ ప్రోగ్రాం టీచర్స్ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి టి వెంగళరావు పేర్కొన్నారు.

# వలస కూలీల ప్రేమ జంట ను ఒక్కటి చేసిన రైతులు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా మధ్యప్రదేశ్ కు చెందిన వలస కూలీలు నేలకొండపల్లి మండలం లోని మోటాపురం లోని భూక్యా మోహాన్రావు, భూక్యా లక్ష్మణ్ లు అనే రైతులకు మిర్చి తోటలో కాయలు వేరేందుకు ఓ ముటా వచ్చారు . ఇలా దాదాపు ఐదేళ్ల నుండి గ్రామలకు వలస వచ్చి, 4 నెలలు పాటు గ్రామంలో మిర్చి తోటలో ఇతర పనులు చేసుకునేవారు. మిర్చి తో పాటు ఇతర పనులు చేసుకుని తిరిగి వారి సొంత గ్రామం కు వెళ్లారు. ఇలా వచ్చిన గుంపులో జంట ప్రేములో పడ్డారు. పూల్సెంగ్ (24), ఆకా (19) అనే ఇరువురు గత మూడేళ్లగా ప్రేమింగుకుంటున్నారు. వీరి ప్రేమ ను గుర్తించిన సదరు రైతు సోదరులు అరువర్గాల అంచులను ఫోన్ ద్వారా కౌన్సిలింగ్ చేసి ఇప్పంచారు. వారి అంగీకరం తెలిపిన తరువాత ముఠా మొత్తం తో అన్ని తానై ఖైతు సోదరులు సోమవారం స్థానిక వీరన్న స్వామి దేవాలయం లో అంగరంగ వైభవంగ ప్రేమ ను గుర్తించిన సదరు రైతు సోదరులు ఇరువర్గాల తల్లిదండ్రులను ఫోన్ ద్వారా కౌన్సిలింగ్ చేసి ఒప్పించారు. వారి అంగీకరం తెలిపిన తరువాత ముఠా మొత్తం తో చర్చించి అన్ని తానై రైతు సోదరులు సోమవారం స్థానిక వీరన్న స్వామి దేవాలయం లో అంగరంగ వైభవంగా కళ్యాణం జరిపించారు. అందుకు అవసరమైన భోజనాలతో పాటు ఇతర ఖర్చులను సైతం రైతు సోదరులు భరించారు. అంతే కాదు... ఈ వివాహం కు గ్రామంలోని గ్రామ పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని నూతన వదువరులను ఆశ్వీరదించారు. సీపీఐ మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు భాగం నరసింహారావు. శ్రీను తదితరులు పాల్గొని రైతు సోదరులను అభినందించారు..



# సిపి నిబంధనలు బేఖాతారు

- ఖుర్షీద్ హోటల్ కు నిబంధనలు వర్తించవా.
- అర్ధరాత్రి వరకు బిర్యాని అమ్మకాలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ లోని వరంగల్, హనుమకొండ పరిధిలో . హోటల్స్, షాప్స్.. వ్యాపార వాణిజ్య సముదాయాలన్నీ ఏవి రాత్రి 10:30 తర్వాత తెరవకూడదు అనే నిబంధనలను విధించారు. కొన్ని రోజుల క్రితం షాప్ యజమానులతో నిబంధనలు ఉల్లంగిస్తే మా పై చర్యలకు బాధ్యులము అని పేపర్లపై ఆయా పోలీస్ స్టేషన్ల సిబ్బంది సంతకాలు చేయించుకున్నారు. కానీ వరంగల్ మండి బజారు లోని ఖుర్షీద్ హోటల్ కు మాత్రం ఎటువంటి నిబంధనలు లెవు వారికీ వర్తించవు అర్ధరాత్రి వరకు హోటల్ నడుపుతూ మరోపక్క పార్సల్ కావాలన్న వారికి రోడ్లపైనే ద్విచక్ర వాహనాల పై అమ్ముతున్నారు. ఎవరైనా ఈ రాత్రి వరకు మీరు షాప్స్ నడపవద్దు కదా అని అడిగితే వారి పని అంతే అసలు వరంగల్ పోలీస్ కమిషనర్ విధించిన నిబంధనలు సాధారణ ప్రజలకేనా అని పలువురు ప్రశ్నిస్తున్నారు.



# శ్రీ గోవిందరాజస్వామి దేవస్థానం, వరంగల్ గోశాల పై అసత్య ప్రచారాలు

- పూజాకైంకర్యాల ఆటంకాలపై దేవాలయ అనువంశిక అర్చకుల ఆవేదన.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**



వరంగల్ నగరంలోని ప్రసిద్ధ శ్రీ గోవింద రాజస్వామి దేవస్థానానికి సంబంధించి, ఇటీవల గోశాల అంశం పై జరుగుతున్న అసత్య ప్రచారాలు, నిరాధార ఆరోపణలు వాటి వల్ల పూజా కైంకర్యాలు నిర్వహణకు కలుగుతున్న ఆటంకాలపై దేవాలయ అనువంశిక అర్చకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నాము. శ్రీ గోవిందరాజస్వామి దేవస్థానానికి సంబంధించిన ఎటువంటి గోశాల ఇప్పటివరకు ఎండోమెంట్ రికార్డులలో నమోదు కాలేదు. ఎండోమెంట్ శాఖ సూచనలు, సలహాలు వారి ఆమోదంతో, దేవాలయ కార్యనిర్వాహణాధికారి అనుమతి మార్గదర్శకత్వంలో దాత పల్లం నాగరాజు తన స్వంత నిధులతో గోశాల నిర్మాణం చేయించినారు.అయితే ఇటీవల కొంతమంది వ్యక్తులు గోశాల నిర్మాణానికి సంబంధించి అసత్య ప్రచారాలు చేస్తూ, వార్తపత్రికల ద్వారా నిరాధార ఆరోపణలను ప్రచారం చేస్తు, మీడియాను కూడా తప్పు దోవపట్టిస్తున్నారు మరియు దేవాలయ ప్రతిష్ఠను దిగజార్చే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ విధమైన ప్రచారాలు అర్చకుల మనోభావాలను తీవ్రంగా దెబ్బ తీస్తున్నాయి.దేవాలయ అభివృద్ధిని సహించలేని కొంతమంది వ్యక్తులు, ఉత్సవ మూర్తుల వద్ద ఉ న్న శ్రీ గోవిందాద్రి గోశాలను, ఆలయ అర్చకులు సమిష్టిగా ఏర్పాటు చేశారని, అలాగే ఒక ప్రైవేటు గోశాలను దేవాలయ గోశాలగా చిత్రీకరిస్తూ అసత్య ప్రచారం చేస్తున్నారు. ఆగోశాల నిర్వహణకు సంబంధించిన స్థలం వివాద్పాదమైనదన్న విషయం అందరికీ తెలిసినదేనని, అర్చకుల సమ్మతితో శ్రీ గోవిందాద్రి గోశాలను (ప్రైవేటు గోశాల) ఏర్పాటు చేసారన్న ప్రచారన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామము.ఇది ఇలా ఉండగా ఇటీవల ఏర్పాటు చేసిన నూతన కమిటి ద్వారా పూజా కైంకర్యాలను నక్రమంగా నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ, వరయోగుల శ్రీనివాస్ వరయోగుల ప్రసాద్ , దేవాలయ తాళాలను తమ వద్ద ఉంచుకొని పూజా కైంకర్యాల నిర్వహణకు అనుమతి ఇవ్వకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఏర్పటుతున్నాయి. ప్రతి శనివారము శాస్త్రోక్తంగా నిర్వహించవలసిన అభిషేక కార్యక్రమాలను కూడా అడ్డుకుంటున్న పరిసితి నెలకొన్నది, ఈ విషయమై భక్తులు ప్రశ్నించినప్పుడు,“ మా ఇష్టనుసారమే కార్యక్రమాలు నిర్వహిస్తాము“ అని సమాధానం ఇవ్వడం భక్తులు మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు దేవాలయ అనువంశిక అర్చకులు శ్రీ గోవిందరాజస్వామి దేవస్థానం.

# ప్రజా దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి**

**ఫిబ్రవరి 2:**



ప్రజల దరఖాస్తులను అధికారులు ప్రాధాన్యత నిచ్చి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా చింతకాని మండలం లచ్చగూడెం గ్రామం నుండి డి. సుజాత ఉపాధి కొరకు స్వీపర్ పోస్ట్ ఇప్పించగలందులకు దరఖాస్తు చేయగా, జిల్లా ఉపాధికల్పన అధికారిని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామం నుండి గ్రామస్థులు, గ్రామంలోని ప్రభుత్వ భూమి ఆక్రమణ కాకుండా చర్యలకు దరఖాస్తు సమర్పించగా, సత్తుపల్లి తహసీల్దార్ నకు విచారణ చేసి, చర్యలు చేపట్టాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. స్థానిక పంపింగ్ వెల్ రోడ్ నుండి పిడకల రాంబాయి, తనకు ఇల్లు లేదని, డబల్ బెడ్ రూం ఇల్లు కేటాయించుటకు దరఖాస్తు సమర్పించగా, హౌజింగ్ పిడి ని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.వైరా పట్టణం నుండి ఎస్కె. గాలిబి, తనకు స్థలం ఉందని, తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కు దరఖాస్తు సమర్పించగా, హౌజింగ్ పిడి ని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. తిరుమలాయపాలెం మండలం సుబ్లేడ్ గ్రామం నుండి పి. వెంకటమ్మ, తన భర్త ఎల్లయ్య జూన్, 2023 లో మరణించారని, తనకు ప్రభుత్వం నుండి వితంతు పెన్షన్ మంజూరుకు దరఖాస్తు సమర్పించగా, డిఆర్డీవో కు తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. అనంతరం వివిధ శాఖల్లో పనిచేసి 31 జనవరి న పదవీ విరమణ చెందిన 7 గురు అధికారులు, సిబ్బందిని కలెక్టర్ సన్మానించి, వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ‘హస్తం’ జోరు ఇంద్రేశంలో కాంగ్రెస్ విజయమే లక్ష్యంగా ముమ్మర ప్రచారం

- 6, 7, 8, 9, 12వార్డుల్లో అభ్యర్థులకు బ్రహ్మారథం పట్టిన జనం
- ఇంటింటికీ వెళ్తూ ‘ఆరు గ్యారంటీ’ల వివరణమహిళల నీరాజనాలు.

**పటాన్చెరు / నీలగిరి వార్త**





కాంగ్రెస్‌కే మా ఓటు అంటున్న ఓటర్లుపటాన్‌చెరు మండలం ఇంద్రేశం మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల రాజకీయం రసవత్తరంగా మారింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ప్రచార పర్వంలో దూసుకుపోతున్నారు. ముఖ్యంగా 6, 7, 8, 9, 12 వార్డుల్లో ‘హస్తం’ గాలి బలంగా వీస్తోంది. ప్రత్యర్థులకు సవాల్ విసురుతూ, విజయం సాధించడమే లక్ష్యంగా ప్రచారాన్ని ఉధృతం చేశారు.

**వీకర్ సెక్షన్‌లో జననీరాజనం..**

**అభ్యర్థులకు ఘన స్వాగతం**

సోమవారం వీకర్ సెక్షన్ కాలనీలో కాంగ్రెస్ అభ్యర్థులు ముమ్మరంగా పర్యటించారు. 6వ వార్డు అభ్యర్థి ఐలాపురం నాగరాజు, 7వ వార్డు రఘు నాయక్, 8వ వార్డు బ్యాగరి మల్లేష్, 9వ వార్డు కేతపల్లి స్వామి, 12వ వార్డు ఐలాపురం అనిల్ కుమార్ తమ మద్దతుదారులతో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిశారు. కాలనీ మహిళలు అభ్యర్థులకు మంగళ హారతులు, తిలకాలు పట్టి అపూర్వ స్వాగతం పలికారు. ఈ స్పందన చూసి కార్యకర్తల్లో విజయ ధీమా కనిపిస్తోంది.

**ఆరు గ్యారంటీ’లే గెలుపు గుర్రాలు..**

**పేదలకు ప్రయోజనాలు**

ప్రచారంలో అభ్యర్థులు మాట్లాడుతూ, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకు గ్యాస్ సిలిండర్ వంటి హామీలు తక్కువ కాలంలోనే అమలు అవుతున్నాయని వివరించారు. తమను గెలిపిస్తే వార్డులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైనవిగా మార్చుతామని హామీ ఇచ్చారు.

**రాజకీయ విశ్లేషణ: కాంగ్రెస్ జెండా ఎగరవచ్చుప్రజల మద్దతు,**

అభ్యర్థుల ప్రత్యేక ప్రయత్నాలు చూస్తే 6,7,8,9,12 వార్డుల్లో కాంగ్రెస్ విజయం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు. స్థానిక సమస్యలు తెలుసుకోవడం, ప్రజలతో మమేకంగా ఉండటం పార్టీకి ప్లస్ అవుతాయని చెబుతున్నారు. ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ లో విద్యారంగానికి అన్యాయం

- కేంద్ర ప్రభుత్వం పేదలకు విద్యను దూరం చేసే కుట్ర

**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 02 నీలగిరి వార్త**




ఏఐఎస్ఎఫ్ తెలకపల్లి మండల నూతన సమితి ఎన్నిక తెలకపల్లి సిఎల్ఆర్ డిగ్రీ కళాశాలలో సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏఐఎస్ఎఫ్ నాగర్ కర్నూలు జిల్లా కార్యదర్శి బలుమల ప్రేమ్ కుమార్ . మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ యందు ప్రవేశపెట్టిన2026-2027 వార్షిక బడ్జెట్ లో విద్యా రంగానికి అన్యాయం చేస్తున్నది. 12 ఏళ్ల మోడీపాలనలో విద్యా రంగానికి కేటాయింపులు తగినమొత్తంలో జరగటంలేదు. ఈ సంవత్సరం 53.5 లక్షల కోట్ల మొత్తం బడ్జెట్లో విద్యకు కేటాయించిన నిధులు కేవలం 1,39,289 కోట్లు. ఇది మొత్తం బడ్జెట్లో 2.6 శాతం మాత్రమే! ఈ నిధులు పెరిగినట్లు కనిపించినప్పటికీ మొత్తం బడ్జెట్ లో శాతంలో పెరుగుదల లేదు. కేంద్ర బడ్జెట్ లో కనీసం 10%, జిడిపిలో 6శాతం నిధులు కేటాయించాలని అనేక సంవత్సరాలుగా విద్యావేత్తలు, మేధావులు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నా కూడా ప్రభుత్వం కనీసం పట్టించుకునే పరిస్థితి లేదు.తెలంగాణ విభజన హామీ చట్టంలో ఉన్న విద్యాసంస్థలను కేటాయించకుండా, రాష్ట్రానికి ప్రత్యేక నిధులు కేటాయించకుండా అడుగడుగునా మొండి వైఖరిని ప్రదర్శిస్తుంది. 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్న కూడా తెలంగాణకి రావలసిన నిధులు, హక్కుల గురుంచి నోరుమెదపలేని పరిస్థితి నెలకొన్నది. రాజకీయ ప్రసంగాలు చేయడంలో ముందు వరుసలో ఉండే బీజేపీ ఎంపీలు రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా చేతులు కట్టుకొని ఉంటూ.. తెలంగాణలో ఉన్న విద్యార్థులను, ప్రజలను మోసం చేస్తున్నారు.గత సంవత్సరం బడ్జెట్ 48,21,000,ల కోట్లు కాగా విద్యకు కేటాయించింది 1,28,628 కోట్లు, మొత్తం బడ్జెట్ లో 2.6 శాతం మాత్రమే. బడ్జెట్ కేటాయింపులు లేకుండా బడ్జెట్ ప్రసంగాలు ఎన్ని చేసినా క్షేత్రస్థాయిలో పేద, మధ్యతరగతి ప్రజలకు విద్య అందని ద్రాక్షగా మిగులుతుంది.

# వికసిత్ భారత్ పేరుతో పేదలకు మొండిచేయి

**- ధనికుల ఆస్తులు రెట్టింపు చేసే బడ్జెట్**
**పిసిసి మెంబర్ మహ్మద్ జావేద్ ఆరోపణ**

**ఖమ్మం, నీలగిరి వార్త ఫిబ్రవరి 2:**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వికసిత్ భారత్ అనే పేరుతో పేదల కు మొండి చేయి చూపి ధనికుల ఆస్తులను రెట్టింపు చేసేలా ఉందని పీసీసీ మెంబర్ మహమ్మద్ జావేద్ విమర్శించారు. బడ్జెట్ ప్రధానంగా మౌలిక సదుపాయాలు రక్షణ మూలధన వ్యయాలపై దృష్టి సారించడం తోపాటు పన్నుల పెంపులు (సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్స్ టాక్స్ వంటివి) ఉండడంతో దీనివల్ల సామాన్యులకు ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పన్ను భారం పెంచిన మధ్యతరగతి రైతులకు నిరాశే మిగిల్చిందని అన్నారు. రైతు సాయం పీఎం కిసాన్ నిధిని కూడా పెంచలేదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రానికి సరైన ప్రాధాన్యత కల్పించకపోవడం ఘోర అన్యాయమని ఆయన మండిపడ్డారు. సాగునీటి, రహదారి, విద్య, వైద్య రంగాలకు సంబంధించిన రాష్ట్ర ప్రధాన ప్రాజెక్టులకు కేంద్ర బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం అత్యంత దురదృష్టకరమని విమర్శించారు. , కేంద్ర ప్రభుత్వం వాటిని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు.తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి సహకార ఫెడరలిజం స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధం రాష్ట్ర అభివృద్ధిని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటోం దని ఆరోపించారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న రాష్ట్రాల పట్ల కేంద్రం వివక్ష చూపడం ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతోందని హెచ్చరించారు. తెలంగాణ ప్రజలను మోసం చేసినందుకు కేంద్ర ప్రభుత్వం, అలాగే రాష్ట్ర హక్కుల విషయంలో మౌనంగా ఉన్న బీజేపీ ఎంపీలు బహిరంగంగా క్షమాపణ చెప్పా



లని డిమాండ్ చేశారు. తెలంగాణ నుంచి ఎన్నికైన బీజేపీ ఎంపీలు రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడకపోవడం సిగ్గుచేటని జావీద్ గారు వ్యాఖ్యానించారు.

# జర్నలిస్ట్ ఈశ్వరిని పరామర్శించిన డబ్ల్యూజేఐ ప్రతినిధులు

**ఖమ్మం, నీలగిరి వార్త ఫిబ్రవరి 2:**

ఖమ్మం నగరంలోని ఓ ప్రముఖ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సీనియర్ జర్నలిస్ట్ వంగూరి ఈశ్వరి (దక్ష డిజిటల్ పేపర్) గారిని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా(డబ్లూజేఐ) ప్రతినిధులు సోమవారం పరామర్శించారు. ఇటీవల ఆమె అనారోగ్యానికి గురి కావడంతో వైద్యులు ఆపరేషన్ చేశారు. విషయం తెలుసుకున్న యూనియన్ ప్రతినిధులు, ఆసుపత్రికి వెళ్ళి ఆమెను పరామర్శించారు. అధైర్య పడొద్దని ధైర్యం చెప్పారు. ఆసుపత్రి వైవైద్యులు, యాజమాన్యంతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, కో కన్వీనర్లు యెన్నెబోయిన శ్రీనివాస రావు, ఎం.ఏ అన్సార్ పాషా, ఎన్. రామకృష్ణ, అమరనేని రామకృష్ణ, ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు ఎనిగళ్ళ శ్రీనివాస రావు, జాబిశెట్టి కుటుంబ రావు, బొడ్డు పల్లి రవీందర్, ప్రభాస్ తదితరులు వున్నారు.



# బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఎన్నికల సన్నాహక సమావేశం

**- ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి**
**- బీజేపీ వేములవాడ పట్టణ శాఖ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్**
**-రాష్ట్ర నాయకులు ప్రతాప రామక్రిష్ణ**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి రాజన్న క్షేత్రంలో గత మూడు రోజుల నుంచి జరుగుతున్న పరిణామాలు కాషాయ జెండా ఎగరవేయడానికి అనుకూలంగా కనిపిస్తున్నాయి అన్నారు మోడీ రాజన్న దర్శనం చేసుకున్న క్షేత్రం కావున పట్టణ ప్రజలందరూ పెద్ద ఎత్తున బిజెపి బల పరిచిన అభ్యర్థులను కమలం పువ్వు గుర్తు మీద ఓటు వేసి అందరిని గెలిపించాలని కోరారు కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ జిల్లా అధ్యక్షులు గోపి ప్రతాప రామకృష్ణ లింగంపల్లి శంకర్ సిరికొండ శ్రీనివాస్ బండ బండ మల్లేశం వైభవ్ బాలరాజు కృష్ణస్వామి సత్తయ్య 28 వార్డుల బిజెపి బలపరిచిన అభ్యర్థులు కార్యకర్తలు పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.







# దశదినకర్మలో పాల్గొన్న తాటి

**అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 2, నీలగిరి వార్త న్యూస్:-**

అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని అబ్బుగూడెం గ్రామంలో నెలపట్ల సాంబిరెడ్డి దశదినకర్మలో పాల్గొని చిత్రపటానికి పూలమాలు వేసి నివాళి అర్పించి,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు,ఈ కార్యక్రమంలో చెరుకూరి రవి,చిన్నం రామకృష్ణ,మాజీ సర్పంచ్ బైటి రాజేష్,పెద్దరపు నాగరాజు, చెల్లా రమేష్, రాంబాబు, అజీమ్, తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం డీపీఆర్వో ఎం.ఏ గౌస్ పాషా గారిని మర్యాద పూర్వకంగా కలిసిన డబ్లూజేఐ ప్రతినిధులు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ఫిబ్రవరి 2:**

జిల్లా పౌర సంబంధాల అధికారి (డీపీఆర్వో) ఎం.ఏ గౌస్ పాషాని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్లూజేఐ) ప్రతినిధులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనను కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్లో కలిసి యూనియన్ ప్రతినిధులు, గౌస్ పాషాని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా తన పరిధిలోని జర్నలిస్టుల సమస్యలపై చర్చించి, పరిష్కారానికి సహకరించాలని కోరారు. గౌస్ పాషాని కలిసిన వారిలో డబ్లూజేఐ ఖమ్మం జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, కో కన్వీనర్లు యెన్నెబోయిన శ్రీనివాస రావు, ఎం.ఏ అన్సార్ పాషా, ఎన్. రామకృష్ణ, అమరనేని రామకృష్ణ, ఖమ్మం నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు ఎనిగళ్ళ శ్రీనివాస రావు, జాబిశెట్టి కుటుంబరావు, బొడ్డు పల్లి రవీందర్ తదితరులు వున్నారు.



# మంగాపురంతండా సర్పంచ్ ఔదార్యం

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లోని మంగాపురంతండా సర్పంచ్ దీరావత్ ఆశోక్ణి ఔదార్యం ను చాటుకున్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయం లో గుమస్తాగా పని చేస్తున్న నాగ మాతృమూర్తి సోమవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న సర్పంచ్ ధీరావత్ ఆశోక్రాణి, చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహాకార సంఘం ఉపాధ్యాక్షులు ధీరావత్ రాధాకృష్ణమూర్తి దంపతులు మృతదేహం ను సందర్శించి నివాళులు అర్పించారు. అంత్యక్రియల నిమ్మిత్తం రూ.5 వేల ను కుటుంబ సభ్యలకు అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగరాజు, సొసైటీ మాజీ అధ్యక్షుడు బాలాజీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సీత్యా, గ్రామ పెద్దలు భూక్యా గోబ్రియా, కిషన్రెడ్డి, నరేష్. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# 27వ డివిజన్ లో బయోగ్యాస్ ప్లాంట్ నిర్మాణాన్ని ఆపివేయాలి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

బుధవారం వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 27వ డివిజన్లోని ఒకటో బ్లాక్ చెందిన బడుగు బలహీన వర్గాల దళితులు ప్రజావాణి సంప్రదించి వారి నివాసాలకు ఎదురుగా 30 ఫీట్లలో ఉన్న పాత గ్రెయిన్ మార్కెట్ గోడౌన్లో బయోగ్యాస్ ప్లాంట్ నిర్మాణాన్ని చేపడుతున్నారాని గతంలోనూ ఈ స్థలంని మోడల్ మార్కెట్ చేస్తామని శంకుస్థాపన చేసినారు, కొత్తగా నిర్మించిన నూతన కూరగాయల మార్కెట్ షిఫ్ట్ చేయడం జరిగింది, ఈ చుట్టూ ప్రక్కల ప్రదేశాల్లో మా దళితుల నివాసాలు కూరగాయల మార్కెట్ ,పండ్ల మార్కెట్ ,బస్టాండు, ఆయుర్వేదిక్ హాస్పిటల్ ,బయోగ్యాస్ పెట్టే ప్రదేశానికి అనుకొని ఉన్నాయి, ఇక్కడ రోజుకు కొన్ని వేల మంది వ్యాపారాలు చేయడానికి కొనుగోలు చేయడానికి సందర్శిస్తారు, ముఖ్యంగా మా దళితులు ఇక్కడ నివసిస్తున్నారు బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ద్వారా పీల్చే గాలి కాలుష్యమై చిన్న పిల్లలు, వృద్ధులు, ప్రజలు అనారోగ్యాల పాలయి ప్రాణాలు కూడా కోల్పోయే అవకాశాలున్నాయి, కావున దయతలచి ఈ యొక్క బయోగ్యాస్ ప్లాంట్ నిర్మాణాన్ని ఆపివేయాలని ప్రజలు లేని ప్రదేశాల్లో నిర్మించాలని వేడుకుంటున్నారు, ఈ కార్యక్రమంలో స్థానికులు ఖల్నాయక్, పోల్పాక ప్రేమ్ కుమార్, పోలేపాక విశాల్, పోలెపాక యాకోబు, మధు తదితరులు పాల్గొన్నారు.



# 4న యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో వైద్య శిబిరం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌కు చెందిన రెనోవా హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో 4 (బుధవారం) హనుమకొండ సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో ఉచిత వైద్య, ఆరోగ్య అవగాహనా శిబిరాన్ని నిర్వహించనున్నట్లు విద్యార్థి సేవల విభాగం డైరెక్టర్ డా. వై. వెంకటేశ్వర్లు, కాకతీయ యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. జ్యోతి ఓ ప్రకటనలో తెలిపారు.విద్యార్థులు, బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది, సాధారణ ప్రజల్లో ఆరోగ్య సంరక్షణపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. రెనోవా హాస్పిటల్ చైర్మన్ డా. పెద్దిరెడ్డి శ్రీధర్ రెడ్డి, వైద్య నిపుణుడు డా. రవీంద్రనాథ్ గార్గ్ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించబడుతోందని తెలిపారు.ఈ వైద్య శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్య నిపుణుల బృందం పాల్గొననుంది. కేన్సర్ వైద్య నిపుణుడు డా. భాస్కర్, ఆంకాలజీ సర్జన్ డా. తరుణ్, ఫిజిషన్లు డా. కృష్ణ, డా. ప్రభాకర్, కార్డియాలజిస్ట్ డా. జవహర్, న్యూరో సర్జన్ డా. మురళీధర్ రెడ్డి, జిల్లా మెడికల్ ఆఫీసర్ డా. ఖడ్గమాల హాజరై వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సలహాలు అందించనున్నట్లు వెల్లడించారు.కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా హైదరాబాద్‌లోని డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ క్యాంపస్‌లో రెనోవా హాస్పిటల్ గత 1 సంవత్సరం కాలంగా ఆరోగ్య కేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ వైద్య అవగాహనా శిబిరాన్ని బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది, యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు, బి.ఆర్.ఏ.ఓ.యు స్టడీ సెంటర్ అభ్యాసకులు, పరిసర ప్రాంత నివాసితులు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను బారి మెజారిటీతో గెలిపించాలి

**- శాత్రాజుపల్లి 1వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులూ రేగుల లత, రాజేశం బీఆర్ఎస్ పార్టీ చేరిక**
**- నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మి నరసింహారావు**
**- సీనియర్ నాయకులూ ఏనుగు మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను బారి మెజారిటీతో గెలిపించాలని నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మి నరసింహారావు కోరారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ విలీన గ్రామం శాత్రాజు పల్లి 1వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులూ రేగుల లత, రాజేశం సోమవారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులూ ఏనుగు మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా వారికీ చల్మడ లక్ష్మినరసింహరావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ వేములవాడ మున్సిపల్ పై బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేయాలని కోరారు. దాదాపు 100 మందికి పైగా బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు ఇచ్చట బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.








Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# కోటగిరి మండలంలోని రాంపూర్ గ్రామంలో పశువైద్య శిబిరం

**కోటగిరి ,ఫిబ్రవరి 2 ,నీలగిరి వార్త ప్రతినిధి.**

పీవీ నరసింహారావు వైద్య కళాశాల వారిచే నిర్వహించబడుతున ప్రత్యేక పశువైద్య శిబిరాన్ని కోటగిరి మండలం రాంపూర్ గ్రామంలో పశు వద్య శిబిరాన్ని సోమవారం నిర్వర్తించడం జరిగింది. గ్రామ సర్పంచ్ రాహుల్ నాయక్ మరియుపీవీ నరసింహారావు వైద్య కళాశాల వారిచే నిర్వహించబడుతున ప్రత్యేక పశువైద్య శిబిరాన్ని కోటగిరి మండలం రాంపూర్ విలేజ్ లో నిర్వర్తించడం జరిగింది గ్రామ సర్పంచ్ రాహుల్ నాయక్ మరియు సీనియర్ పొలిటికల్ నాయకుడు రవీందర్ గారుశ్రీనివాస్ గారు మరియు పశు వైద్య డాక్టర్లు మరి వారి యొక్క బృందం బాన్సువాడ నియోజకవర్గం సేవా కార్యకర్త తోట శ్రీకాంత్ గారు హాజరు కావడం జరిగింది సీనియర్ పొలిటికల్ నాయకుడు రవీందర్ శ్రీనివాస్ , పశు వైద్య డాక్టర్లు మరి వారి యొక్క బృందం బాన్సువాడ నియోజకవర్గం సేవా కార్యకర్త తోట శ్రీకాంత్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కోటగిరి అంగన్వాడి సెంటర్లో శ్రీమంతం ప్రోగ్రాం నిర్వహణ

**కోటగిరి, ఫిబ్రవరి 2, నీలగిరి వార్త ప్రతినిధి.**

కోటగిరి మండల కేంద్రంలోని చావడి వద్ద అంగన్వాడి కేంద్రంలో స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్ వారి ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాలో శ్రీమంతం ప్రోగ్రాం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గంగారెడ్డి, అంగన్వాడి మీద సెంటర్ల టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



# గ్రీన్ ఇండియా ఛాలెంజ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన చల్మెడ లక్ష్మీ నరసింహారావు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మాజీ రాజ్యసభ సభ్యులు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అధినేత జోగినపల్లి సంతోష్ కుమార్ స్వయంగా తాను కెమెరలో భందించిన పక్షులు చిత్రాలను కలిపిన నూతన క్యాలండర్లను వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి చలిమేడ లక్ష్మీ నరసింహారావు కి పార్టీ ఆఫీసులో అందించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా గౌరవ జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన కార్యక్రమం చేపట్టి కోట్లాది మొక్కలు నాటడమే కాకుండా ప్రతి ఒక్కరితో నటిస్తూ తన వంతుగా తోడ్పడుతూ అందులో భాగంగా తను స్వయంగా తీసిన పక్షుల చిత్రాలతో కూడిన క్యాలండర్ ను బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మరియు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మెంబర్ కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# కేంద్ర ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ బలహీనర్గాలకు నిధులు తగ్గించడం తీవ్ర అన్యాయం

- రూ ల53.47 లక్షల కోట్ల బడ్జెట్ లో
- ఉపాధి హామీ పథకానికి,ఎస్సీ,ఎస్టీ,బీసీ వర్గాల పలు సంక్షేమ పథకాలకు బడ్జెట్లో తగిన నిధులు కేటాయించక పోవడం బాధాకరం
- పొలాస నరేందర్ ఇంచార్జ్ బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన 2026-2027 బడ్జెట్ రూ!! 53.47 లక్షల కోట్లలో అట్టడుగు బడుగు బలహీనవర్గాల సంక్షేమము కొరకు సరిపడు నిధులు కేటాయించాల్సింది పోయి నిధులు తగ్గించడం బాధాకరమని బలహీన వర్గాలకు చెందిన ఉపాధి హామీ పథకానికి సైతం నిధులు తగ్గించడంతో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాలకు తీవ్రంగా నష్టం జరుగుతుందని పొలాస నరేందర్ అన్నారు ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీ వర్గాలకు సంబంధించిన స్కాలర్ షిప్ లు,ఉపాధి పథకలు గురుకులాలు, హాస్టళ్ల లాంటి వాటికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయిస్తారని ఆశించడం జరిగిందని కానీ అట్టడుగు బడుగు బలహీనర్గాలకు తాజా బడ్జెట్ కేటాయింపులను చూచిన పిదప తీవ్ర నిరాశ , నిస్పృహ ఏర్పడిందని పొలాస నరేందర్ అన్నారు.ఉపాధితో పాటుగా,విద్య,ఆర్థిక స్వావలంబన, నైపుణ్యాభివృద్ధి, వ్యవసాయానికి సరిపడు నిధులు బడ్జెట్లో కేటాయింపు జరగక పోవడంతో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తున్నందున బడ్జెట్ కేటాయింపులు సవరించాలని కేంద్ర ప్రభుత్వంను నరేందర్ కోరారు. ఈ బడ్జెట్ బలహీన వర్గాల బడ్జెట్ కాదని, ఇది దశ దిశ దార్శనికత లేని బడ్జెట్ అని, బడ్జెట్లో కేటాయించిన నిధులు కూడా పూర్తి స్థాయిలో ఖర్చు చేయకపోవడం సరైన విధానం కాదని పట్టానాభివృద్ధి గ్రామీణాభివృద్ధి,విద్య,ఆరోగ్యం,వ్యవసాయం,సాంఘీక సంక్షేమము లాంటివి చాల ముఖ్యమైనవని వీటికి బడ్జెట్ తగ్గించకుండా,పూర్తి స్థాయిలో బడ్జెట్ కేటాయించాలని నరేందర్ కేంద్ర ప్రభుత్వంను కోరారు.

# పోతంగల్ మండలంలోని సుంకిని గ్రామంలో పశు వైద్య శిబిరం

**కోటగిరి, పోతంగల్, ఫిబ్రవరి 2, నీలగిరి వార్త ప్రతినిధి.**

పోతంగల్ మండలంలోని సుంకిని గ్రామంలో పశు వైద్య కళాశాల కోరుట్ల ఎన్ఎస్ఎస్ విభాగం మరియు పశు వైద్య పశు సంవర్ధక శాఖ తెలంగాణ, నిజామాబాద్ జిల్లా మరియు లయన్స్ క్లబ్ బోధన్ వారి ఆధ్వర్యంలో పోతంగల్ మండలంలోని సుంకిని, అనే గ్రామంలో ప్రత్యేక పశు వైద్య శిబిరశీ నిర్వహించడం జరిగింది. సర్పంచ్ షాజీ పటేల్,మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు, లయన్స్ క్లబ్ ప్రతినిధి హనుమంత్ రావు, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ పశు వైద్య శిబిరం ద్వారా వివిధ వైద్య నిపుణుల సమక్షంలో అనేక రకాల జబ్బులకు, ఆరోగ్య సమస్యలకు, చర్మ వ్యాధి పరీక్షలు, పేడ పరీక్షలను చేయడం జరిగింది. గర్భకోశ నిపుణుల సమక్షంలో 13 పశువులకు తొలి దశ గర్భఈరోజు పశు వైద్య కళాశాల కోరుట్ల చీూ విభాగం మరియు పశు వైద్య పశు సంవర్ధక శాఖ తెలంగాణ, నిజామాబాద్ జిల్లా మరియు లయన్స్ క్లబ్ బోధన్ వారి ఆధ్వర్యంలో పోతంగల్ మండలంలోని సుంకిని అనే గ్రామంలో ప్రత్యేక పశు వైద్య శిబిరశీ నిర్వహించడం జరిగింది. సర్పంచ్ షాజీ పటేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు, లయన్స్ క్లబ్ ప్రతినిధి హనుమంత్ రావుగార్లు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ పశువైద్య శిబిరం ద్వారా వివిధ వైద్య నిపుణుల సమక్షంలో అనేక రకాల జబ్బులకు, ఆరోగ్య సమస్యలకు, చర్మ వ్యాధి పరీక్షలు, పేడ పరీక్షలను చేయడం జరిగింది. గర్భకోశ నిపుణుల సమక్షంలో 13 పశువులకు తొలి దశ గర్భ చూడి నిర్ధారణ చేయడం జరిగినది. 13 ఆవు మరియు గేదె దూడలకు, 6 గొర్రెలకు, 26 మేకలకు నట్టల నివారణ కొరకు మందులను త్రాగించడం జరిగినది. జిల్లా పరిషత్ హై స్కూల్, సుంకిని పాఠశాలలో విద్యార్థులకు పశువుల నుండి మనుషులకు మనుషుల నుండి పశువులకు సంక్రమించే వ్యాధుల, రేబీస్ వ్యాధి మరియు వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కలిగించడం జరిగినది. పశుపోషకులకు మినరల్ మిక్చర్ , కాల్షియం అందివ్వడం జరిగినది. వివిధ వైద్య నిపుణులు డాక్టర్ జయ శ్రీ, డాక్టర్ శ్రవంతి, డాక్టర్ విశాల్, డాక్టర్



సాయి చరిత, పోతంగల్ మండల పశు వైద్యాధికారి డాక్టర్ సురేష్ జూనియర్ వెటర్నరీ డాక్టర్స్, లైవ్ స్టాక్ అసిస్టెంట్ సుధీర్, గోపాలమిత్ర సాయిలు గార్లు పాల్గొనడం జరిగింది. సర్పంచ్ షాజీ పటేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు, లయన్స్ క్లబ్ ప్రతినిధి హనుమంత్ రావుగార్లు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. చూడి నిర్ధారణ చేయడం జరిగినది. 13 ఆవు మరియు గేదె దూడలకు, 6 గొర్రెలకు, 26 మేకలకు నట్టల నివారణ కొరకు మందులను త్రాగించడం జరిగినది. జిల్లా పరిషత్ హై స్కూల్, సుంకిని పాఠశాలలో విద్యార్థులకు పశువుల నుండి మనుషులకు మనుషుల నుండి పశువులకు సంక్రమించే వ్యాధుల, రేబీస్ వ్యాధి మరియు వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కలిగించడం జరిగినది. పశుపోషకులకు మినరల్ మిక్చర్ , కాల్షియం అందివ్వడం జరిగినది. వివిధ వైద్య నిపుణులు డాక్టర్ జయ శ్రీ, డాక్టర్ శ్రవంతి, డాక్టర్ విశాల్, డాక్టర్ సాయి చరిత, పోతంగల్ మండల పశు వైద్యాధికారి డాక్టర్ సురేష్ జూనియర్ వెటర్నరీ డాక్టర్స్, లైవ్ స్టాక్ అసిస్టెంట్ సుధీర్, గోపాలమిత్ర సాయిలు, పాల్గొనడం జరిగింది. సర్పంచ్ షాజీ పటేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు, లయన్స్ క్లబ్ ప్రతినిధి హనుమంత్ రావు, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.

# సిపిఐ పోరాట ఫలితమే కోటగిరి నూతన బస్టాండ్ నిర్మాణం

**కోటగిరి, ఫిబ్రవరి 2, నీలగిరి వార్త ప్రతినిధి.**

కోటగిరి మండల కేంద్రంలో శ్రీ నలంద స్కూల్ లో సిపిఐ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది సిపిఐ మండల కార్యదర్శి ఏ విట్టల్ కూడా అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది దీనికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ హాజరయ్యారు ఈ సమావేశాన్ని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ సిపిఐ సుదీర్ఘ పోరాటపరితమే ఈరోజు కోటగిరిలో నూతన బస్టాండు నిర్మాణం చేపడుతున్నారని కోటగిరి లో మండల కేంద్రం ఉన్నప్పటికీ బస్టాండు లేక మహిళలకు బాత్రూం లేక ఎన్నో ఇబ్బందులు గురవుతున్నారని విద్యార్థులు మహిళలు నడిరోడ్డుపై నిలబడి బస్ కోసం వెయిటింగ్ చేసి ఎండనక వాననక ఇబ్బందులకు గురవుతున్నారని ఈ విషయంపై సిపిఐ ప్రజల పక్షాన నిలబడి సిపిఐ సుదీర్ఘ పోరాటాలు నిర్వహించింది తాసిల్దార్ గారికి వినతి పత్రాలు ధర్నాలు దశరవారీగా నిర్వహించారు నూతన బస్టాండ్ నిర్మించడం చాలా సంతోషకరమే కానీ బస్టాండు నిర్మాణానికి 15 లక్షల రూపాయలతో నిర్మించడం కరెక్ట్ కాదని అన్నారు గౌరవ శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి దత్తత తీసుకున్న గ్రామంలో కనీసం 1000 గజాల స్థలాన్ని తీసుకొని సుమారు 50 లక్షలతో బస్టాండ్ నిర్మిస్తే బాగుంటుందని ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందని అన్నారు ఇప్పటికైనా కోటగిరి గ్రామంలో ఉన్న ప్రజాప్రతినిధులు నాయకులు




ఆలోచించాలని ఈ విషయంపై దృష్టి పెట్టి బస్టాండు నిర్మాణం కు మీరు కృషి చేయాలని అన్నారు కార్యక్రమంలో సిపిఐ పార్టీ బాన్సువాడ ఇన్చార్జి దుబాస్ రాములు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై ఓమయ్య ,సిపిఐ మండల నాయకులు నల్లగంగాధర్ ,వీరేశం, వార్డు సభ్యులు గూడు మియా పోతంగల్ మండల కార్యదర్శి ప్రసాద్ బర్ల సునీల్, ముజిప్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ పరిధి లోని ప్రైవేట్ ప్రభుత్వ ఎరువుల డీలర్లు కు యూరియా కొనుగోలు యాప్ పై అవగాహన

- వేములవాడ సొసైటీలో రైతులకు యూరియా యాప్ ద్వారా బుకింగ్
- మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లావ్యాప్తంగా ఎరువుల కొనుగోలు యాప్ అందుబాటు లోకి వచ్చింది.ఇకపై ఎవరైన రైతులు యూరియా కొనుగోలు చేయాలంటే ఖచ్చితంగా ఎరువుల యాప్ ద్వారానే తమకు కావాల్సిన యూరియా సంచులు ముం దుగా బుకింగ్ చేసికోవాలి. ఈ యాప్ లో జిల్లాలోని మొత్తం ప్రభుత్వ మరియ్ ప్రైవేట్ డీలర్ వద్ద ఉన్న మెత్తం యూరియా సంచులు కనబడును మరియు రైతులు తమకు నచ్చిన డీలర్ నందు అనగా ఏదైన మండలములో లేక తన సొంత మండలములో యూరియా కొనగోలు చేయవచ్చు ఇట్టి యాప్ గురించి సంబందిత డీలర్ లేద ప్యాక్స్ సహాకార సొసైటీ వద్ద సలహా కేంద్రం మరియు యాప్ పైనా సంబందిత వ్యక్తీని ఉంచడం జరిగింది కావున రైతులూ ఇట్టి అవకాశన్ని సద్వినియోగం చేసుకోగలరు యాప్ లింక్ ఇవ్వడం జరిగింది ఇది గూగుల్ ప్లే స్టోర్ ల కూడ లభించును వేములవాడ సొసైటీలో రైతులకు యూరియా యాప్ గురించి చెప్పి యాప్ ద్వార యూరియా బుకింగ్ చేసి ఇవ్వడం జరిగింది ఇచట మండల వ్యవసాయ శాఖ అధికారులు మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్ వేములవాడ పరిధి లోని ప్రైవేట్ మరియు ప్రభుత్వము ఎరువుల డీలర్లు అందరికి ఎరువుల యాప్ ద్వారా అవగాహన చేయడం జరిగింది ఇందులో బాగంగా అందరు ఎరువుల యాప్ నుండి ఎరువులు అమ్మలని చెప్పడం జరిగిందిఅని వ్యవసాయ అధికారులు తెలిపారు ఇచట



ప్రభుత్వ ప్రైవేటు డీలర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో ౹ూూ తనిఖీలు.. రూ.1.30 లక్షల అనుమానాస్పద నగదు స్వాధీనం

- మున్సిపల్ ఎన్నికల వేళ తంగళ్లపల్లి బ్రిడ్జి వద్ద కారులో లెక్కలేని నగదు పట్టివేత...

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

కొనసాగుతున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని తంగళ్లపల్లి బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన ౹ూూ చెక్‌పోస్టులో పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు ఉదయం సుమారు 11:46 గంటల సమయంలో ఖూ40 చీ 4315 నంబర్ గల కారును పోలీసులు ఆపి తనిఖీ చేయగా, అందులో లెక్కలలో లేని మరియు అనుమానాస్పదమైన నగదు రూ. 1,30,000/- (రూపాయలు ఒక లక్ష ముప్పై వేల మాత్రమే) ఉన్నట్లు గుర్తించారు. కారు డ్రైవర్ మరియు యజమాని మోహిత్ కుమార్ బి.ఎస్ తండ్రి సుబ్బరామిరెడ్డి, నివాసం జయప్పనల్లి గ్రామం, కర్నాటక రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఆయన జగిత్యాల జిల్లా పోరండ్ల గ్రామానికి వెళ్తున్నట్లు పోలీసులకు తెలిపారు.ఎన్నికల నిబంధనలు మరియు చట్టపరమైన విధానాల ప్రకారం, ౹ూూ బృంద ఇన్‌చార్జ్ శ్రీకాంత్ పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి నగదు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.నగదు మూలం మరియు వినియోగ దారులు ప్రతి ఒక్కరూ రసీదు ఆధారాలు కలిగి ఉండాలని తెలిపారు.



# మహాశివరాత్రి జాతర ఆహ్వాన వాల్ పోస్టర్ల ప్రారంభం

- తొలి వాల్ పోస్టర్‌ను ఆలయ పర్యవేక్షకులు జి.శ్రీనివాస్ శర్మ ప్రారంభించారు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం మరియు అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో రాబోయే మహాశివరాత్రి జాతర సందర్భంగా ఆహ్వాన వాల్ పోస్టర్లను తెలంగాణ వ్యాప్తంగా అతికించేందుకు ఏర్పాట్లు చేపట్టారు. ఫిబ్రవరి 14, 15, 16 తేదీలలో జరగనున్న మహాశివరాత్రి జాతరకు సంబంధించి తొలి వాల్ పోస్టర్‌ను ఆలయ పర్యవేక్షకులు జి. శ్రీనివాస్ శర్మ ప్రారంభించారు ఈ జాతరకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలిరానున్న నేపథ్యంలో జాతర వివరాలు భక్తులకు తెలియ జేసేందుకు వాల్ పోస్టర్ల ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆలయ వర్గాలు తెలిపారు.



# గ్రామీణ క్రీడాకారులకు వేదికగా సి.ఎం.కప్ పోటీలు..!!









- క్రీడాకారులను ప్రోత్సహించిన తహసిల్దార్ తూము రవీందర్ పటేల్.

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి:**

**జనవరి 02 :**

పల్లెల నుంచి ప్రపంచ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సి.ఎం.కప్ క్రీడల పోటీలు అంతర్గాం మండల కేంద్రంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. అంతర్గాం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్, అంతర్గాం టి.టి.ఎస్‌లో సోమవారం ఉదయం 10 గంటలకు ఈ క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ వంటి క్రీడలను నిర్వహించారు. క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమంలో అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్, ఎం.పి.డి.ఓ. తిరుపతి, ఎం.ఇ.ఓ. ఏకాంబరం, అంతర్గాం సర్పంచ్ రవి కుమార్‌తో పాటు పి.ఇ.టి.లు శోభారాణి, తిరుపతి, మౌనిక, నిర్మల పాల్గొన్నారు. వీరంతా కలిసి కబడ్డీ ఆటలో పాల్గొని క్రీడలను అధికారికంగా ప్రారంభించారు. గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం అంతర్గాం, పోట్యాల గ్రామాలకు చెందిన క్రీడాకారులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామీణ స్థాయి క్రీడా కారులకు ప్రోత్సాహం కల్పించి, వారి ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చే లక్ష్యంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ తూము రవీందర్ పటేల్ మాట్లాడుతూ,"క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక బలాన్ని పెంపొందిస్తాయి. గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో దేశానికి పేరు తీసుకొచ్చే క్రీడాకారులు రావాలి. విద్యతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ క్రమశిక్షణ, కష్టపడి పనిచేసే తత్వాన్ని అలవర్చుకోవాలి. ఈ సి.ఎం.కప్ పోటీలు మీ ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చే గొప్ప వేదిక. ప్రతి ఒక్కరూ క్రీడాస్ఫూర్తితో పాల్గొని విజేతలుగా నిలవాలి" అని విద్యార్థులను, క్రీడాకారులను ఉద్దేశించి ప్రోత్సహించారు. విజేతలకు బహుమతులు ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఈనెల మూడవ తారీఖున బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మెడికల్ క్యాంప్ కూడా నిర్వహించారు. క్రీడాకారుల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో అంతర్గాం, పోట్యాల గ్రామాల క్రీడాకారులు, యువకులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సనుగుల ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా అధికారి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం లోని సనుగుల ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి -1 దబ్బెడ హనుమండ్లు సందర్శించి పాఠశాల పనితీరును, తరగతి గది బోధనా కార్యక్రమాలను ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల పనితీరును, పర్యవేక్షించి, పరిశీలించి తగు సూచనలు సలహాలు చేశారు. సర్వ శిక్ష అభియాన్ లో భాగంగా, విద్యా బోధనలో సాంకేతికత ను జోడించి, బోధనా మెరుగు పరచడానికి కృషి చేయాలని, దీంట్లో భాగంగా పాఠశాలకు, మంజూరు అయిన ఇంటారాక్టివ్ పానెల్ బోర్డు ను, అమర్చుటకు కావాల్సిన సదుపాయాలు కల్పించడానికి అనువైన తరగతి గది పరిశీలించి, చేయాల్సిన ఏర్పాట్లపై సర్వ శిక్ష అభియాన్ సిబ్బంది కి సూచనలు చేశారు. ఇట్టి కార్యక్రమంలో సర్వ శిక్ష అభియాన్ సంబంధించిన సిబ్బంది హరీష్ మరియు కార్తిక్ లు హనుమండ్లు వెంట ఉన్నారు ఇట్టి కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి దబ్బెడ హనుమండ్లు తో పాటు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్ మరియు ఉపాధ్యాయులు కోరెపు శ్రీనివాస్ మరియు సర్వ శిక్ష అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.



# రాజకీయ గుర్తింపు కోసం మునీర్ పేరిట పుస్తకం




**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

ఫ్యూడల్ వ్యవస్థలో ప్రజల రక్షణ కోసం సర్వస్వం త్యాగం చేసిన మహోన్నత మూర్తి స్వర్గీయుడు మునీర్ సార్. మావోయిస్టులు, కిరాయి హంతకుల చేతిలో హత్యకు గురైన కార్మిక నాయకులు వీ.టి అబ్రహం ప్రియ నేస్తంగా గుర్తింపు పొందిన మునీర్ సింగరేణి కార్మికుల హక్కుల కోసం సమాజ హితం కోసం సర్వస్వం త్యాగం చేసిన త్యాగమూర్తుల, మహనీయుల జాబితాలో స్థానం పొందారు. కోల్ బెల్ట్ వ్యాప్తంగా యూనియన్ నేతలు మొదలు రాజకీయ నాయకులకు, రాజకీయ పార్టీలకు బిక్ష పెట్టిన ఘనత సీనియర్ జర్నలిస్ట్ స్వర్గీయ మునీర్ సార్ కు సొంతం అంటే అతిశయోక్తి కాదు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఢిల్లీ నోయిడా దాకా అగ్గి రాజేసిన సింగరేణి కార్మికుల సమ్మెకు వ్యూహకర్త, మార్గదర్శకులు మునీర్ సార్ కు వక్ఫ్ బోర్డు, ఎమ్మెల్సీ, మీడియా అకాడమీ చైర్మన్ వంటి పదవులను ఇస్తామంటూ ప్రభుత్వాలు అఫర్ చేసిన చిరునవ్వుతో సున్నితంగా తిరస్కరించిన ప్రజా నాయకుడు మునీర్. ప్రజల సౌభాగ్యం కోసం ప్రజల మంగళం కోసం రాజకీయ నాయకులు ముందు వరసలో ఉండాలని గ్రామ స్థాయి నేతల నుండి ముఖ్యమంత్రుల వరకు ముక్కుసూటిగా చెప్పిన రాజకీయ గురువు. కోల్ బెల్ట్ వ్యాప్తంగా జరిగిన అనేక ఉద్యమాలతో ప్రత్యక్ష లేదా పరోక్ష సంబంధాలతో మునీర్ జీవితం సాగింది తేటతెల్లం. సింగరేణిలో నాడు కొనసాగిన అక్రమ అరెస్టులు, లాకప్ మరణాలు, ఎన్కౌంటర్ లు, మహిళల పోరాటాలను ప్రజలు ప్రభుత్వాల ముందు పెట్టిన అక్షర సత్యం మునీర్. ద్విచక్ర వాహనంతో చిన్న ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చేరిన మునీర్ చికిత్స పొందుతున్న సమయంలో క్యాన్సర్ బారిన పడినట్లు ఆది చివరి దశలో ఉన్నట్లు పిడుగు లాంటి వార్తతో మునీర్ కుటుంబ సభ్యులు సహా సిరుల తల్లి సింగరేణికి తీరని దుఃఖం మిగిల్చింది. అలసిన శరీరంతో ఇక సెలవు అంటు మార్చి 25 తెల్లవారుజామున మునీర్ సార్ కన్నుమూసారు. మునీర్ మృతి అనంతరం ఆ ఇంటి వైపు కన్నెత్తి చూడని రాజకీయ నాయకుల తమ నిజస్వరూపం బహిర్గతం చేసుకున్నారు. ప్రజల కోసం జరిగే ఉద్యమాలు, త్యాగాలు తమ గుత్తా సొమ్ము అంటు అమరుల పేరిట పుస్తకాలను వెలుగులోకి తెస్తూ వ్యవస్థీకృత నేరాలకు పాల్పడే కొందరు వ్యక్తులు అడ్డగా మారింది కోల్ బెల్ట్. అమరత్వం పేరుతో ఆస్తులు, అధికారం లక్ష్యంగా ఉనికి చాటుకుంటూ కుహనా మేధావులుగా చెలామణి అవుతున్న పలువురు వ్యక్తులు ఓ ముఠాగా ఏర్పడి మునీర్ కుటుంబ ఇంటి పరిస్థితి గురించి తెలుసుకోవడం కాదు కదా ఆ కుటుంబ సభ్యుల అనుమతి అభిప్రాయాలు తెలుసుకోకుండా పూర్తి తప్పుడు సమచారంతో పుస్తకం వెలుగులోకి తెస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి వివేక్ వెంకటస్వామి, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, కొప్పుల ఈశ్వర్ వంటి నేతలు, బ్యూరో క్రాట్లు ఇతర అధికారుల దృష్టి ఆకర్షించే ప్రయత్నంగా మునీర్ పేరిట పుస్తకం తెస్తున్నట్లు ఈ ముఠా పై ఆరోపణలు వినిపిస్తున్నాయి.



# శాత్రాజ్ పల్లి లో బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగు జ్యోతి కి మద్దతుగా నేతల ప్రచారం జోరు

- కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని పిలుపు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ విలీన గ్రామం శాత్రాజ్ పల్లి లో మున్సిపల్ ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా కొనసాగుతుంది సోమవారం ఉదయమే అభ్యర్థులు ప్రచారానికి పరుగులు పెడుతున్నారు ఈ నేపథ్యంలో శాత్రాజ్ పల్లి 2వ వార్డు కౌన్సిలర్ గా బరిలో ఉన్న ఏనుగు జ్యోతి తమ ప్రచారాన్ని జోరుగా ప్రారంభించారు. 2వ వార్డులో గ్రామ బీఆర్ఎస్ నాయకులు జ్యోతి కి మద్దతుగా ఇంటింటికి తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుడిసె సదానందం మాట్లాడుతూ ఏనుగు మనోహర్ రెడ్డి కుటుంబం గ్రామానికి ఎన్నో సేవలు చేస్తూ గ్రామ అభివృద్ధికి తోడ్పడ్డారని, వార్డు అభివృద్ధి కోసం ఏనుగు జ్యోతి కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఏనుగు తిరుపతి రెడ్డి, గుడిసె పురుషోత్తం, మెట్ట దేవానంద్ తో పాటు గ్రామ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.









# ప్రజల మనిషి నిట్టు వినోదా భాయ్

- ప్రజా నాయకుడు వెంకట్రావు
- ప్రచారంలో దూసుకుపోతున్న వినోద భాయ్ వెంకట్రావు....

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త...**

కామారెడ్డి 35 వ వార్డు కౌన్సిలర్ వినోద బాయ్ వెంకట్రావు తన వార్డులో ఇంటింట ప్రచారంలో ప్రజల నుండి భారీ స్పందన లభిస్తుంది. ప్రచారంలో గల్లికి వెళ్లిన ఇంటికి వెళ్లిన సొంత కుటుంబ వ్యక్తుల లాగా ఆప్యాయంగా 35వ వార్డు కౌన్సిలర్ వినోద భాయ్ వెంకటరావును పలకరిస్తున్నారు. కామారెడ్డిలో నిట్టు వెంకట్రావు గతంలో చేసినటువంటి సేవలను ప్రజలు స్వాగతిస్తున్నారు. మరియు ఆయన కుటుంబం ఎంత ఎదిగిన ఒదిగినటువంటి వ్యక్తి అని ప్రజలు కొనియాడుతున్నారు. వినోద భాయ్ వెంకట్రావు లాంటి వ్యక్తులు మా వాడుకు రావడం మా గల్లీ కౌన్సిలర్ గా నిలవడం మేము చేసుకున్న అదృష్టం అని గల్లీ వాసులు ప్రజలు అభిమానులు వివిధ కుల సంఘ నాయకులు 35 వార్డ్ అభ్యర్థిని అభినందిస్తున్నారు. వెంకట్రావు కుటుంబం నిస్వార్థ కుటుంబం మాకు ఏ ఆపద వచ్చిన మంచి చెడ్డలకు తనకు తోచినంత ఆర్థిక సాయం చేసే వ్యక్తి మనసున్న మహారాజు వెంకట్రావు కుటుంబమని 35 వ వార్డు ప్రజలు తెలిపారు. కచ్చితంగా కామారెడ్డిలో వినోదం భారీ మెజార్టీతో గెలిపిస్తామని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు.




# వేములవాడ బీజేపీ కి భారీ షాక్

- వేములవాడ మున్సిపల్ చైర్మన్ లక్ష్యంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీ
- కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ కౌన్సిలర్ రామతీర్థం హరీష్-కృష్ణవేణి
- కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ 12 వార్డుకు చెందిన రామతీర్థం హరీష్-కృష్ణవేణి లు రాష్ట్ర ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు..రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని విప్ సూచించారు గత పది సంవత్సరాలలో గత ప్రభుత్వం వేములవాడ అభివృద్ధిని విస్మరించిందని అన్నారు వేములవాడ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు.









# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం రుద్రావరం గ్రామానికి చెందిన అర్బన్ మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బొమ్మ తిరుపతి నానమ్మ బొమ్మ ముత్తమ్మ మరియు ఊరడి రాములు మరణించగా విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.





## ఫ్లెక్సీల వివాదం పోలీసులకు తలారి ఫిర్యాదు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు : కొవ్వూరు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మారణకాండ సృష్టిస్తుందని దీనిలో భాగంగానే వైఎస్ఆర్సీపీ ముఖ్య నాయకులపై దాడులకు తెగబడుతున్నారని కొవ్వూరు నియోజక వర్గ వైఎస్సార్సీపీ మాజీఎమ్మెల్యేలు కన్వీనర్ తలారి వెంకటరావు ఆరోపించారు. వైఎస్ఆర్సీపీ ముఖ్య నాయకులు, మాజీ మంత్రి అంబటి రాంబాబు పై దాడిని ఖండిస్తూ నిరసన చేపట్టి కొవ్వూరు పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తలారి వెంకట్రావు మాట్లాడుతూ చంద్రబాబు, టీడీపీ నాయకులు పదే పదే ఆరోపించినట్టుగా తిరుపతి లడ్డూ ప్రసాదం లో వాడే నెయ్యిలో ఎటువంటి జంతు కొవ్వు కలవలేదని తేలడంతో కొత్త నాటకానికి తెరలేపారని గుర్తుచేశారు. తాము చేసిన తప్పును కప్పి పంచేందుకు మాజీ ముఖ్యమంత్రి, వైవీ సుబ్బారెడ్డి ఫొటోలను ముద్రించి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం దేనికి సంకేతం అన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో టీడీపీ నాయకులు హింసను ప్రేరేపిస్తూ దాడులు చేస్తున్నారని గుర్తు చేశారు. ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని వెంటనే ఫ్లెక్సీలు తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు చిట్టూరి అన్నవరం, నాయకులు కంఠమణి రమేష్ బాబు, తోట రామకృష్ణ, ఉప్పులూరి సూరిబాబు, గంధం శేష సాయి, రుత్తల భాస్కరరావు, తదితర నాయకులు పాల్గొన్నారు.




## మానవతా ఆధ్వర్యంలో మెగా జాబ్ డ్రైవ్ జాబ్ మేళా

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గోపాలపురం వారి ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీన శార్వాణి హై స్కూల్ నందు ఉదయం 10 గంటల నుండి మెగా జాబ్ డ్రైవ్ జరగనున్నందున గోపాలపురం దేవరపల్లి తాళ్లపూడి కొయ్యలగూడెం నిడదవోలు, కొవ్వూరు తదితర మండలాల నుండి నిరుద్యోగులైన యువత యువకులు పదో తరగతి ఐటిఐ ఇంటర్ డిగ్రీ,ఇంజనీరింగ్ చేసిన నిరుద్యోగులు ఈ జాబ్ మేళా ను ఉపయోగించుకొని ఉద్యోగాలు పొందాలని మానవతా మండల చైర్మన్ జొన్నలగడ్డ రాంబాబు అధ్యక్షులు ఫణి కిషోర్, డైరెక్టర్ జోడాల వెంకట్ కోరారు. 20 పైగా కంపెనీలు, 1200 ఉద్యోగాలు ఇవ్వడానికి టెక్ మహీంద్రా,ఇసుజు, హెచ్డిఎఫ్సి, ఆక్సిస్ బ్యాంక్,పానోసోనిక్, హుందాయి వంటి ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీస్ వస్తున్నాయి అని శార్వాణి స్కూల్, గోపాలపురం నందు 13 వ తేదీన అందరూ హాజరై ఉద్యోగాలు పొందాలని మానవతా సభ్యులు కోరారు. ఈ కార్యక్రమం లో ట్రెజరర్ జోగేంద్ర ప్రసాద్, కో చైర్మన్ నెల్లి చంద్ర శేఖర్, కన్వీనర్ కృపా వరప్రసాద్ రెడ్డి,సభ్యులు రాజశేఖర్, రాధాకృష్ణ, నరేంద్ర,నాగరాజు, అనిల్ పాల్గొన్నారు.



## గ్రామ దేవత మంచాలమ్మ ను బెల్లం చెరుకుతో అలంకరణ

**మంత్రాలయం, ఫిబ్రవరి 2 నీలగిరి వార్త**

మంత్రాలయం గ్రామదేవత శ్రీ మంచాలమ్మ దేవి కి పౌర్ణమి పురస్కరించుకొని ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పసుపు కుంకుమ నీళ్లు, తుంగభద్ర జలాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేశారు. అనంతరం వివిధ రకాల ఫలాలతో పంచామృత అభిషేకాలు నిర్వహించారు. వెండి కవచాలు, బంగారు ఆభరణాలు, పట్టుచీరలు, గాజులు, పూలు మరియు బెల్లం చెరుకుతో అలంకరించారు. నైవేద్యాలు సమర్పించి మంగళ హారతులు ఇచ్చారు.బెల్లం చెరుకుతో అలంకరించిన మంచాలమ్మ దేవి ని దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## యు కొత్తపల్లి మండల జనసేన అధ్యక్షుడుగా అక్షయ్

**యు. కొత్తపల్లి ఫిబ్రవరి 2 నీలగిరి వార్త:**

యు కొత్తపల్లి మండలం జనసేన అధ్యక్షుడిగా రావు అక్షయ్ భారీ మెజార్టీతో గెలుపొందారు శనివారం నిర్వహించిన గ్రామ వార్డు ఓట్లతో మండల అధ్యక్షుడుగా అక్షయ్ గెలుపొంద డంతో జన సైనికుల్లో ఆనంద ఉత్సవాలు వెలువత్తయ్ 276 ఓట్లు గాను 260 ఓట్లు పోల్ అవ్వగా ప్రత్యర్థి వేగిశెట్టి నికిల్ పై 53 ఓట్ల ఆదిక్యంతో అక్షయ్ గెలుపొందారు ఉత్కతభరితంగా గొల్లప్రోలు జనసేన ప్రధాన కార్యాలయం వద్ద నిర్వహించిన ఎన్నికల్లో జనసేన నాయకులు చేరుకొని అక్షయ్ గెలుపు కోసం కృషి చేసిన గ్రామ, వార్డ్ కమిటీ సభ్యులకు రావు అక్షయ్ కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో అందుబాటులో ఉంటూ జనసేన పార్టీ ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు తన వంతు హర్నిశలో కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు అలాగే ఉప్పాడ గ్రామానికి చెందిన దొడ్డి దుర్గాప్రసాద్ 57 ఓట్ల మెజార్టీతో మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షుడిగా గెలుపొందారు.

# అంబటి మాటలు సభ్యసమాజానికి సిగ్గు చేటు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు కొవ్వూరు నియోజకవర్గం టిడిపి దళిత నాయకులు, కార్యకర్తలు కొవ్వూరు పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఎన్టీఆర్ విగ్రహం దగ్గర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై వైసిపి మాజీ మంత్రి అంబటి రాం బాబు చేసిన వ్యాఖ్యలపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి దళిత నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పై వ్యక్తి గతంగా అసభ్య పదజాలం ఉపయోగిస్తూ దూషించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న చంద్రబాబుపై సభ్య సమాజం తలదించుకునేలా మాట్లాడడం అంబటి రాంబాబు అహంకారానికి నిదర్శమని మండిపడ్డారు . అనంతరం కొవ్వూరు పోలీస్ స్టేషన్ లో అంబటి రాంబాబు కంప్లైంట్ ఇవ్వటం జరిగింది. ఈ



కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వేమగిరి వెంకట్రావు, తూర్పుగోదావరి జిల్లా టిడిపి కార్యదర్శి మరపట్ల కళాధర్, కొవ్వూరు నియోజక వర్గం టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు వరిగేటి కాంతరాజు ఏఎంసి డైరెక్టర్ కొప్పాకు విజయ్ కుమార్ , శ్రీహరి, సోమలక్ష్మీ, బొండాడ సత్యనారాయణ, ప్రతాఫ్, బొంతా కిషోర్, పెనుమాక జయరాజ్, కొప్పాక జవహర్ విజయకుమార్, కనకరత్నం, మనోజ్, రమేష్, గోవింధ్ రాజు, కడియం గోపీ,శారమ్మ, చరణ్, బహుధూర్, మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నెహ్రూ బజార్ షిర్డీ సాయి బాబా మందిరంలో ఘన రుద్రాభిషేకం, మూలమంత్ర హోమం, కుంకుమ అర్చన

**నీలగిరి వార్త :మార్కాపురం జిల్లా**

షిర్డీ సాయి బాబా మందిరం ప్రాంగణంలో చంద్ర మౌళీశ్వర దేవాలయంలో సోమ వారం రెండవ రోజు ఘనమైన పూజ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, దీక్ష హోమం, మూలమంత్ర చండి హోమం, మంత్ర పుష్ప, తీర్థ ప్రసాద వినియోగం ఘనంగా జరిగాయి. సాయంత్రం మహిళా భక్తులచే సామూహిక కుంకుమ అర్చన పూజ నిర్వహించ బడింది. ఈ కార్యక్రమాలు మైలటూరి రవిశంకర శర్మ, రంగనాథ శర్మ బృందం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.మందిరం కార్యదర్శి గోపాలుని హరి హర రావు మరియు కార్యనిర్వాహకురాలు వై. ధన లక్ష్మి తెలిపారు, బుధవారం ఏకాదశ రుద్రాభిషేకం, మహా కుంభాభిషేకం, హోమం పూర్ణహుతి, శివ-పార్వతుల శాంతి కళ్యాణం కార్యక్రమాలు జరుగుతాయని, సాయంత్రం 6 గంటలకు స్వామివారి ఊరేగింపులో భక్తులు అందరూ పాల్గొనాల్సిందని తెలిపారు.మందిరం అధ్యక్షులు పేరం సత్యనారాయణ, కోశాధికారి పీ. ఎల్. ఎన్. వి. నాగరాజు, కమిటీ సభ్యులు గోపి, శెట్టి కొండయ్య, సాయిబాబా, విజయ్, కృష్ణ మోహన్, మహిళా సంఘ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదంగా ముగించారు. మందిరం మేనేజర్ సతీష్ నాయుడు పర్యవేక్షణ చేశారు.ఈ ఘన కార్యక్రమంలో భక్తులు, దేవాలయాన్ని దర్శించడానికి వచ్చినవారు ఎంతో ఆనందం పొందారు. పూజా ప్రక్రియలు భక్తుల ఆధ్యాత్మిక ఆనందాన్ని మరింత పెంపొందించాయని మందిరం అధికారులు తెలిపారు.







# మహాత్మా గాంధీ పేరు తొలగింపు సరికాదు ఉపాధి హామీ పథకంపై డా. షేక్ మహబూబ్ వలి

**నీలగిరి వార్త :మార్కాపురం జిల్లా**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని డాక్టర్ షేక్ మహబూబ్ వలి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈరోజు మార్కాపురం జిల్లా, మార్కాపురం మండలంలోని పెద్ద నాగులవరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్యటించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మరియు మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త షేక్ సైదా ఆదేశాల మేరకు ఈ సందర్శన జరిగింది.డాక్టర్ షేక్ మహబూబ్ వలి తెలిపారు, డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, డాక్టర్ మన్మోహన్ సింగ్ భారతదేశ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో 2006 ఫిబ్రవరి 2న ప్రారంభించిన ఈ పథకం ఈరోజుకి 20 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. పేదల ఉపాధి అవకాశాలను పెంపొందించడమే ప్రధాన ఉద్దేశ్యంగా ఈ పథకం ప్రవేశపెట్టబడిందని, అయితే ప్రస్తుతం ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం పథకానికి కొత్త పేరు పెట్టి కొనసాగించటం అసమంజసమని విమర్శించారు.గతంలో కేంద్రం తొంబై శాతం , రాష్ట్రం పది శాతం నిధులు భరించేది, కానీ ఇప్పుడు కేంద్రం అరవై శాతం , రాష్ట్రం నలభై శాతం నిధులు భరించాల్సి వస్తుందనేది పేదలకు నష్టం అని డాక్టర్ షేక్ మహబూబ్ వలి తెలిపారు. పని దినాల సంఖ్య 100 నుండి 125కి పెంచడం కూడా పేదల ఉపాధి అవకాశాలను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుందని అన్నారు.మహాత్మా గాంధీ ఏ ఒక్క కులానికి, మతానికి, ప్రాంతానికి చెందిన వ్యక్తి కాదని, ఆయన యావత్ భారత దేశానికి జాతిపిత అని, ఆయన పేరు



తొలగించడం ద్వారా ఎలాంటి లాభం వస్తుందో స్పష్టత కావాలని డాక్టర్ షేక్ మహబూబ్ వలి ప్రశ్నించారు. పేరు మార్చినంత మాత్రాన ఉపాధి అవకాశాలు పెరుగుతాయా అని కూడా చెప్పారు.ఇకపై ఉపాధి హామీ పథకంపై పంచాయి తీలకు నిర్ణయాధికారం లేకుండా, అన్ని నిర్ణయాలు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటుందని, రానున్న రోజుల్లో కాంట్రాక్టర్లకు పనులు అప్పగిస్తే పని గంటలు, వేతనాలు ఎలా ఉంటాయో పరిగణించాల్సిన అవసరం ఉందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ అబ్దుల్లా, షేక్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

## మార్కాపురంలో రహదారి భద్రత అవగాహన ర్యాలీ ఎమ్మెల్యే, జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు

**నీలగిరి వార్త: మార్కాపురం జిల్లా**

మార్కాపురం పట్టణంలో రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో స్థానిక పోలీస్ స్టేషన్ నుండి రహదారి భద్రత అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మరియు మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ర్యాలీ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ, రోజురోజుకు పెరుగుతున్న రహదారి ప్రమాదాలకు ప్రధాన కారణం ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడమేనని తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీటు బెల్ట్ ధరించడంతో పాటు వేగ నియంత్రణ పాటించాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలు పాటిస్తేనే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు.అలాగే మార్కాపురం పట్టణంలో పెరుగుతున్న వాహన రద్దీని దృష్టిలో ఉంచుకొని త్వరలో ట్రాఫిక్ సంకేతాలను ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడంతో పాటు మార్కాపురం పట్టణాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ, రహదారి భద్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుని బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ట్రాఫిక్ నియమాలను పాటించినప్పుడే ప్రమాదాలను నివారించడం సాధ్యమవుతుందని తెలిపారు. రహదారి భద్రతకు అవసరమైన మౌలిక వసతులు, సంకేతాలు, సూచిక బోర్డులు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు.ఈ రహదారి భద్రత అవగాహన ర్యాలీలో మార్కాపురం డీఎస్పీ యు. నాగరాజు, పట్టణ సీఐ, పట్టణ ఎస్ఐ, పోలీసు సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొని ట్రాఫిక్ నిబంధనల ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు.











## దివ్యాంగుల హక్కుల చట్టం అమలు చేయాలి : జే సీ ను ఆశ్రయించిన నవ్యాంధ్ర వికలాంగుల సేవాసమితి





**నీలగిరి వార్త :మార్కాపురం జిల్లా**

ఈరోజు మార్కాపురం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులును నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవాసమితి జిల్లా అధ్యక్షులు ముల్లా మదర్ వలి కలిసి వినతిపత్రం అందజేశారు. మార్కాపురం జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఔట్సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ బేసిక్ ఉద్యోగాలలో దివ్యాంగులకు నాలుగు శాతం రిజర్వేషన్‌ను తప్పనిసరిగా అమలు చేయాలని ఆయన కోరారు.వివరాల్లోకి వెళితే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దివ్యాంగులకు పలు సంక్షేమ పథకాలతో పాటు ఔట్సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ బేసిక్ ఉద్యోగాల్లో నాలుగు శాతంరిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, సంబంధిత శాఖల అధికారులు వాటిని సక్రమంగా అమలు చేయడం లేదని ముల్లా మదర్ వలి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిర్లక్ష్యం కారణంగా అర్హులైన ఎంతోమంది దివ్యాంగులు నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని తెలిపారు.ప్రతి ప్రభుత్వ శాఖలో సకలాంగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ, దివ్యాంగుల రిజర్వేషన్‌ను మాత్రం పట్టించుకోకపోవడం అన్యాయమని అన్నారు. దివ్యాంగుల హక్కుల చట్టం2016 ప్రకారం నిర్దేశించిన నాలుగు శాతం రిజర్వేషన్‌ను నేటికీ అమలు చేయకపోవడంతో దివ్యాంగులు కార్యాలయాల చుట్టూ తిరుగుతూ వినతిపత్రాలు ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు.ఇప్పటికైనా ఈ అంశాలన్నింటినీ సమగ్రంగా పరిశీలించి, దివ్యాంగుల హక్కుల చట్టం2016 ప్రకారం అర్హులైన దివ్యాంగులకు ఔట్సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ బేసిక్ ఉద్యోగాల్లో అవకాశాలు కల్పించాలని జాయింట్ కలెక్టర్‌ను కోరారు. దీనికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వుల కాపీలను కూడా జిల్లా జాయింట్ కలెక్టర్‌కు అందజేశారు.ఈ కార్యక్రమంలో గాలిముట్టి రాంబాబు, ఎం. కృష్ణ, ఎస్.డి. ఆరిఫా, ఎస్.డి. సుభాని, కె. రంగస్వామి, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడలో 78 గంటల మౌన దీక్ష గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం కోసం కొండిశెట్టి సురేష్ బాబు

**నీలగిరి వార్త : మార్కాపురం జిల్లా**

గ్రామీణ వైద్యుల (ఆర్.ఎం.పి/పీఎంపీ) దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో విజయవాడ ధర్నా చౌక్ వద్ద 78 గంటల మౌన దీక్ష ఫిబ్రవరి 16 నుండి 19 తేదీల వరకు చేపట్టనున్నట్లు గ్రామీణ వైద్యుల జాతీయ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కొండిశెట్టి సురేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్నికల హామీలు: 2024 ఎన్నికల సమయంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం గ్రామీణ వైద్యుల సమస్యలను పరిష్కరిస్తామని, శిక్షణ తరగతులు నిర్వహించి సర్టిఫికేట్లు ఇస్తామని హామీ ఇచ్చింది.క్షేత్రస్థాయి కృషి: కూటమి గెలుపు కోసం గ్రామీణ వైద్యులు రాష్ట్రవ్యాప్తంగా కృషి చేశారు. అయితే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సమస్యల పరిష్కారంపై స్పష్టమైన చర్యలు తీసుకోకపోవడం విచారకరం.ప్రభుత్వ స్పందన: సమస్యలపై చర్చించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లను అపాయింట్‌మెంట్ కోసం కోరినప్పటికీ ఇప్పటి వరకు ప్రతిస్పందన లభించలేదు. ముఖ్యమంత్రి, మంత్రులు నారా లోకేష్, సత్యకుమార్ యాదవ్‌లకు వినతిపత్రాలు అందజేశాక కూడా స్పందన లేకపోవడం సమస్యను మరింత బలహీనంగా చేసింది.చారిత్రక పాఠం: గత ప్రభుత్వాలు కూడా గ్రామీణ వైద్యుల సమస్యలను నిర్లక్ష్యం చేసి అధికారానికి దూరమయ్యాయని గుర్తు చేస్తూ, ప్రస్తుత ప్రభుత్వం ఆ తప్పు పునరావృతం చేయకూడదని కొండిశెట్టి సురేష్ బాబు అన్నారు.కొండిశెట్టి సురేష్ బాబు ప్రకారం, ఫిబ్రవరి 16 నుండి 19 వరకు విజయవాడ ధర్నా చౌక్, గాంధీ నగర్‌లో 78 గంటల మౌన దీక్ష చేపట్టబడుతుంది. గ్రామీణ వైద్యుల వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తే 2029 ఎన్నికల్లో దాని ప్రతికూల ఉంటుందని ఆయన హెచ్చరించారు.

## శాంతి భద్రతల కు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేసిన

## - వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదిప్ రెడ్డి

**మంత్రాలయం, ఫిబ్రవరి 2 నీలగిరి వార్త**

మంత్రాలయం: తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూ ప్రసాదంలో జంతు కొవ్వు, ఆవు కొవ్వు, చేప నూనె కల్తీ జరిగిందని చేసిన ఆధార రహిత పోస్టర్లను డిజైన్ చేసి, ముద్రించిన, నిధులు సమకూర్చిన మరియు ఏర్పాటు చేసిన వ్యక్తులు, తెలుగుదేశం పార్టీ నాయకులను గుర్తించి, వారి పై చట్టప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదిప్ రెడ్డి సోమవారం మంత్రాలయం సీఐ రామంజులు ను కోరారు.సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఆయన మాట్లాడుతూ సంబంధిత తప్పుడు మరియు అపవాదులు కలిగిన పోస్టర్లను తక్షణమే తొలగించేందుకు చర్యలు తీసుకొని, ప్రజల్లో శాంతి భద్రతలు భంగం కలిగించకుండ ముందస్తు నివారణ చర్యలు చేపట్టి,భవిష్యత్తులో అవమానకరమైన మరియు బాధ్యతా రహితమైన ప్రజా ప్రకటనల వల్ల ప్రజల్లో అశాంతి, భక్తుల మధ్య విభజన మరియు ప్రజా శాంతి భంగం కలిగిన మరియు సామాజిక సామరస్యం హితార్థం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం పలు డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని లీగల్ ప్రతినిధి గురురాజ రావు తో కలిసి సీఐ రామంజులు కి అందజేశారు.ఈ కార్యక్రమంలో వైసిపీ మండల ఆధ్యక్షులు జి.భీమిరెడ్డి, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, నాయకులు బూదూరు లక్ష్మి నారాయణ రెడ్డి, ఉప సర్పంచ్ హోటల్ పరమేష్ స్వామి, ఎంపిటీసీ సభ్యులు వెంకటేష్ శెట్టి, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లు పట్టివేత

**మంత్రాలయం, ఫిబ్రవరి 2 నీలగిరి వార్త**

మంత్రాలయం మండల కేంద్రంలోనిఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న 4 ట్రాక్టర్లను పట్టుకోవడం జరిగిందనితహశీల్దార్ రమాదేవి తెలిపారు.మంత్రాలయం లోని గ్రామ శివారులో సోమవారం మధ్యాహ్నం ట్రాక్టర్ ల ద్వారా నది ప్రాంతం నుంచి ఎలాంటి ప్రభుత్వం అనుమతులు తీసుకోకుండా యదేచ్చగా ట్రాక్టర్లలో అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా తహశీల్దార్ రమాదేవి, ఆర్ ఐ.జనార్ధన్, వీఆర్వో భీమన్న గౌడ్, తలారి నర్సయ్య,లుసంఘటన స్థలానికి చేరుకొని 4 ట్రాక్టర్లను పట్టుకొని తహశీల్దార్ కార్యాలయానికి తరలించినట్లు ఆమె తెలిపారు.తహశీల్దార్ రమాదేవి మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేనిదే ఇసుకను అక్రమ రవాణా చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని కేసు నమోదు చేయడంతో పాటు వాహనాన్ని సైతం జప్తు చేసుకుంటామని ఆమె వెల్లడించారు. అనంతరం ఒక్కొక్క ట్రాక్టర్కు గాను 10000 ఫైన్ విధించి వదిలేయడం గమనార్హం.



## తిరుమల లడ్డుపై తప్పుడు ప్రచారాలపై చర్యలు తీసుకోవాలి, పోలీసులకు వైసీపీ నేతల ఫిర్యాదు

**నీలగిరి వార్త : మార్కాపురం జిల్లా**

పవిత్రమైన తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి లడ్డుపై అనేక అనుమానాలు, ఆధారరహిత ఆరోపణలు పూర్తిగా అసత్యమని సీబీఐ నివేదిక స్పష్టంగా వెల్లడించినప్పటికీ, ఇంకా కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారాలు, అసత్య వార్తలు ప్రచారం చేస్తూ భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని వైసీపీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో ముందుగా మార్కాపురం పట్టణంలోని శ్రీ లక్ష్మి పద్మావతి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణ పోలీస్ స్టేషన్‌ను వైసీపీ రాష్ట్ర కార్యనిర్వాహక మండలి సభ్యులు వెన్నా హనుమారెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి అన్నా రాంబాబు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డితో పాటు పార్టీ నాయకులు కలిసి సందర్శించారు.

ఈ సందర్భంగా తిరుమల లడ్డుపై అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ ఎస్సై సైదు బాబుకు ఫిర్యాదు అందజేశారు. సీబీఐ నివేదిక వచ్చినప్పటికీ తప్పుడు ప్రచారాలు కొనసాగించడం ద్వారా కోట్లాది మంది భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందని వారు పేర్కొన్నారు.

తిరుమల లడ్డూ అనేది కేవలం ప్రసాదం మాత్రమే కాకుండా కోట్లాది మంది భక్తుల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీక అని, దానిపై కావాలనే అసత్యాలు ప్రచారం చేయడం అత్యంత ఖండనీయమని వైసీపీ నేతలు అన్నారు. ఇటువంటి ప్రచారాలు చేసే వారిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యార్థుల హాజర శాతాన్ని పెంచే విధంగా కృషి చేయండి

**యు. కొత్తపల్లి నీలగిరి వార్త:**

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచే విధంగా ఉపాధ్యాయుల కృషి చేయాలని జనసేన మండల అధ్యక్షుడు రావు అక్షయ్ తెలిపారు.యు కొత్తపల్లి మండలంలో నూతనంగా ఎన్నికైన మండల జనసేన పార్టీ అధ్యక్షుడు రావు అక్షయ్ సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వివిధ గ్రామాల్లో పర్యటించారు ఉప్పాడ కొత్తపల్లి వీర్రాజు జిల్లా పరిషత్ హై స్కూల్ లో మధ్యాహ్నం భోజనం పరిశీలించి అక్కడే భోజనం చేశారు.విద్యా బోధన సంబంధించి. తదితర వివరాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.పదో తరగతి విద్యార్థులు స్కూల్ కి పూర్తిగా హాజరు కావడం లేదని. రావు అక్షయ్ కి వివరించారు.ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ప్రతిరోజు స్కూల్ కి హాజరవ్వాలని విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి విద్యార్థులు స్కూలుకు వచ్చే విధంగా చూడాలని చెప్పారు.కూటమి ప్రభుత్వం విద్య వైద్యానికి అత్యంత పెద్దపీట వేస్తున్నారని అన్నారు.ఏపీ డిప్యూటీ సీఎం పిఠాపురం ఎమ్మెల్యే కొణిదల పవన్ కళ్యాణ్ మన ఎమ్మెల్యే అవడం నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని తెలియజేశారు. ఈయన వెంట ఉపాధ్యక్షుడు దొడ్డి దుర్గాప్రసాద్,గంట విజయ్ కుమార్, సానా నాగు తదితరులు పాల్గొన్నరు.



# జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై మరోసారి ప్రభుత్వానికి వినతులు

- ఫెడరేషన్ సభ్యత్వానికి విశేష స్పందన

-రేపటితో ముగియనున్న గడువు

**విశాఖపట్నం సిటీ**

**నీలగిరి వార్త : ఫిబ్రవరి 2:**

రాష్ట్ర వ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టులు పెండింగ్ సమస్యలు పరిష్కారానికి మరోసారి ప్రభుత్వానికి వినతులు సమర్పించనున్నట్లు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి (ఎన్ఎజె)ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు గంట్ల శ్రీనుబాబు విశాఖ జిల్లా అధ్యక్షులు పి నారాయణ లు తెలిపారు.ఈ మేరకు సోమవారం విశాఖ జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో ఉన్న ఏపీ ఎన్జీవో హోం లో పలువురు వర్కింగ్ జర్నలిస్టులకు నూతన సభ్యత్వ రెన్యువల్స్ కార్డులు వీరు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య సభ్యులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ తొలి విడతగా అక్రిడేషన్లు.. ఇళ్ల స్థలాలు.. పెన్షన్లు. హెల్త్ ఇన్సూరెన్స్. ప్రమాద బీమా.. వివిధ కమిటీల్లో జర్నలిస్టు సంఘాలకు అవకాశం కల్పించడంతోపాటు మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని 11 డిమాండ్లతో వినతి పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి, మంత్రి నారా లోకేష్ తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులకు ఉన్నతాధికారులకు వినతులు సమర్పించడం జరిగిందన్నారు. అయితే అందులో చాలా అంశాలు ఏళ్లు గడుస్తున్నా కార్యరూపం దాల్చలేదన్నారు. కాబట్టి రాష్ట్ర కార్యవర్గం ద్వారా తక్షణమే మరోసారి వినతులు సమర్పించాలని నిర్ణయించామన్నారు. వీలైనంత త్వరగా ఈ కార్యక్రమం పూర్తి చేస్తామన్నారు. ఈ సమావేశంలో విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాసరావు,బ్రాడ్ కాస్ట్ కార్యదర్శి కింతాడ మదన్, వివిధ ప్రాంతాలకు చెందిన జర్నలిస్టులు పాల్గొన్నారు.

**రేపటితో ముగియనున్న సభ్యత్వం గడువు**



ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్, ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్,ఏపీ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ ల విశాఖ జిల్లా సభ్యులు బుధవారం సాయంత్రంలోగా తమ కార్డులు రెన్యువల్ చేసుకోవాలని అలాగే నూతన సభ్యత్వం స్వీకరించాలని యూనియన్ నాయకులు గంట్ల శ్రీను బాబు.. పి నారాయణ.జి శ్రీనివాసరావులు కోరారు. అన్ని ప్రాంతాలకు సంబంధించిన వారు విశాఖ జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఏపీ ఎన్జీవోహంలో సభ్యత్వకార్డులు బుధవారం సాయంత్రంలోగా స్వీకరించాలన్నారు. ఈనెల 28 నుంచి ఫెడరేషన్ నిర్వహిస్తున్నసభ్యత్వానికి విశేష స్పందన లభిస్తుందన్నారు.

**ఒకే యూనియన్ కు పరిమితం కండి**

అలాగే ఇతర యూనియన్లలో సభ్యత్వం కలిగి ఉంటే అటువంటివారు తమ వద్ద గుర్తింపు కార్డులు తీసుకోవాల్సిన అవసరం లేదన్నారు. కొనసాగాలని వీరు స్పష్టం చేశారు.

## మధురవాడలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- వినతులు స్వీకరించిన గంటా

**విశాఖ/మధురవాడ నీలగిరి వార్త : ఫిబ్రవరి 2:**

గ్రేటర్ విశాఖ మధురవాడ జోనల్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ప్రజా సమస్యల పట్ల అధికారులు స్పందిస్తున్న తీరు ఆయన పరిశీలించారు. వేదికకు వచ్చిన ప్రజలతో మాట్లాడి పరిష్కారానికి సంబంధిత అధికారులకు సూచించారు. వీధి దీపాలు, రోడ్లు, మురుగు నీటి కాల్వలు, శిధిలాల తొలగింపు, మంచినీటి సరఫరా తదితర అంశాలపై 39 ఫిర్యాదులు వచ్చాయి. వీటన్నింటికి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ ఒమ్మి అయ్యప్ప నాయుడు, ఏఎంహెచ్ఓ రాజా రవికుమార్, ఏసీపీ సబ్బం శాస్త్రి, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, పిల్లా వెంకట్రావు, మొల్లి లక్ష్మణరావు, గరే గుర్నాథ్, నమ్మి రమణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.